E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 103 (కాంప్లిమెంటరీ కాపీ) 19-2 - 2024 పేజీలు : 12

Digital Edition







## అందరి చూపు.. అటు వైపే.. తెరపైకి హేమాహేమీల పేర్లు..!

- మల్కాజిగిరి సీటుపై అన్ని పార్టీల గురి
- టికెట్ కోసం పదుల సంఖ్యలో ప్రయత్నాలు
- పట్టు నిలుపుకునేలా కాంగ్రెస్ కసరత్తు
- తమదే గెలుపంటున్న బీఆర్ఎస్, బీజేపీ
- మూడు పార్టీల నుంచి టికెట్‌కు తీవ్రపోటీ
- ఇప్పటికే ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రజల్లోకి..
- అధిష్ఠానాల చుట్టూ తిరుగుతున్న ఆశావహులు
- అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గంలో రాజకీయ 'వేఢీ'

మల్కాజిగిరి, ఫిబ్రవరి 18: : దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గంగా పేరుగాంచిన నగరంలోని మల్కాజిగిరి స్థానంపై అన్ని పార్టీల చూపు పడింది. ఇప్పటివరకు ఇక్కడి నుంచి ఎంపీగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈసారి కూడా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థే విజయం సాధించేలా ఆ పార్టీ తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తోంది. అలాగే ఈ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు సైతం పోటీ పడుతున్నాయి. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి పోటీకి హేమాహేమీల పేర్లు తెరపైకి వస్తున్నాయి. వివరాలు 2లో



### రాజకీయాలు కాదు:

## దేశమే ముఖ్యం : మోదీ

బీజేపీ కార్యకర్తలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల రెండోరోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. వివరాలు 2లో



### సీఎం జగన్ ఆ విషయంలో

## చాలా ధైర్యవంతుడు

గుంటూరు జిల్లా: సీఎం జగన్ చాలా ధైర్యవంతుడని.. కానీ ఆ ధైర్యాన్ని చెడు పనులు చేయడంలో చూపుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ (%జూ× చీఖతీఖఖుఅఖ%) వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విధ్వంసమే లక్ష్యంగా పాలన చేస్తున్నారని మండిపడ్డారు. తనను కాపాడమని జగన్ మోదీ కాళ్ల పట్టుకుంటున్నారని సెటైర్లు వేశారు. పదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను ఏర్పాటు చేయలేదని అన్నారు. ఎల్ఐసీ, స్టీల్ ప్లాంట్ లాంటి దిగ్గజ సంస్థలను అమ్మేస్తున్నారని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్ల మీద సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని నారాయణ అన్నారు. వివరాలు 2లో

### ఐదో రోజుకి చేరిన రైతుల ఆందోళన

### నేడు నేతలతో కేంద్ర మంత్రుల చర్చలు ..



తమ డిమాండ్ల సాధన కోసం పంజాబ్, హర్యానా రైతులు ఢిల్లీ ఛలో కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.. రైతులు చేపట్టిన ఆందోళన నేటికి అయిదో రోజుకి చేరింది.. ఈ నేపథ్యంలో రైతు సంఘాల నాయకులతో కేంద్ర ప్రభుత్వం నేటి సాయంత్రం నాలుగోసారి చర్చలు జరుపనుంది. కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానందరాయ్‌లు నేడు ఛండీగడ్‌లో రైతులతో భేటీ కానున్నారు.




### -హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్: భాగ్యనగరం హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత ముప్పై ఏళ్లలో హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం మాజీ సీఎం చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. వివరాలు 2లో



## ఆ విధానం సబబే.. మద్దతు తెలుపుతూ మాజీ రాష్ట్రపతికి జేడీ (యూ) వినతిపత్రం..

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ఒకే దేశం – ఒకే ఎన్నికలు విధానానికి వివిధ పార్టీల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తుండగా మరికొన్ని స్వాగతిసున్నాయి.

ఆ విధానం సబబే.. మద్దతు తెలుపుతూ
మాజీ రాష్ట్రపతికి జేడీ (యూ) వినతిపత్రం..

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ఒకే దేశం – ఒకే ఎన్నికలు విధానానికి వివిధ పార్టీల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. వివరాలు 2లో




### -మీడియాని కోరిన సంజయ్ జాజు

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు శనివారం నగరంలో పీఐబీ, సీబీసీ, డీపీడీ, డీడీ, ఏఐఆర్, సీబీఎఫ్‌సీ వంటి తెలంగాణ మీడియా విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. ప్రభుత్వ కమ్యూనికేషన్ విస్తృత వ్యాప్తి, సమర్థవంతమైన వ్యాప్తిని సాధించడానికి అన్ని మీడియా విభాగాల సమన్వయ ప్రాముఖ్యత గురించి వివరించారు. వివరాలు 2లో



## మేడారం భక్తులకు ప్రత్యేక రైళ్లు..

వివరాలు 2లో

### వివిధ ప్రాంతాలనుంచి వరంగల్‌కు 30 రైళ్ల ఏర్పాటు

ఖమ్మం: ములుగు జిల్లా మేడారంలో ఈ నెల 21 నుంచి నాలుగు రోజుల పాటు జరగనున్న సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.

## అందరి చూపు.. అటు వైపే..

## తెరపైకి హేమాహేమీల పేర్లు..!

**మల్కాజిగిరి సీటుపై అన్ని పార్టీల గురి**

**టికెట్ కోసం పదుల సంఖ్యలో ప్రయత్నాలు**

**పట్టు నిలుపుకునేలా కాంగ్రెస్ కసరత్తు**

**తమదే గెలుపంటున్న బీఆర్ఎస్, బీజేపీ**

**మూడు పార్టీల నుంచి టికెట్‌కు తీవ్రపోటీ**

**ఇప్పటికే ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రజల్లోకి..**

**అధిష్ఠానాల చుట్టూ తిరుగుతున్న ఆశావహులు**

**అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గంలో రాజకీయ వే'డీ'**

మల్కాజిగిరి, ఫిబ్రవరి 18: దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గంగా పేరుగాంచిన నగరంలోని మల్కాజిగిరి స్థానంపై అన్ని పార్టీల చూపు పడింది. ఇప్పటివరకు ఇక్కడి నుంచి ఎంపీగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈసారి కూడా ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థే విజయం సాధించేలా ఆ పార్టీ తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తోంది. అలాగే ఈ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు సైతం పోటీ పడుతున్నాయి. ఇప్పటికే ఆయా పార్టీల నుంచి పోటీకి హేమాహేమీల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఈ సెగ్మెంట్‌లోని అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించడం.. గులాబీ పార్టీకి కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. అలాగే కేంద్రంలో మరోసారి బీజేపీదే ప్రభుత్వమంటూ కాషాయం నేతలు సైతం ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా అన్ని పార్టీలకు చెందిన ఆశావహులు మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్లలో వాల్‌పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేసి తాము పోటీకి సిద్ధమంటూ తమ పార్టీల అధిష్ఠానాలకు తెలిసేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. అవకాశం ఇస్తే పోటీ చేస్తామంటూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎసకు చెందిన ఆశావహులు పలు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నారు.

**బీజేపీ నుంచి హేమాహేమీలు..**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తరఫున మల్కాజిగిరి సీటును దక్కించుకునేందుకు




చాలా మంది పోటీ పడుతున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి సీనియర్ నేత ఈటల రాజేందర్, మాజీ ఎంపీ చాడ సురేశ్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు మురళీధర్ రావు, కూన శ్రీశైలంగౌడ్, సురానా ఇండస్ట్రీస్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త విజయ్‌సురానా, కృష్ణధర్మ పరిషత్ జాతీయ కార్యదర్శి, బీజేవైఎం స్టేట్ స్పోర్ట్స్ కన్వీనర్ జి.రాముయాదవ్, విద్యావేత్త పల్లవి మోడల్ స్కూల్స్ అధినేత మల్క కొమురయ్య తదితరులు ఈ సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పత్రికా ప్రకటనలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల దృష్టితోపాటు అధిష్ఠానం దృష్టిలో పడేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**బీఆర్ఎస్ నుంచి మల్లారెడ్డి తనయుడు!**

కాంగ్రెస్ నుంచి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణతోపాటు ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్, సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అలాగే బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయన మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్ష బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

## రాజకీయాలు

## కాదు:దేశమే ముఖ్యం : మోదీ

బీజేపీ కార్యకర్తలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల రెండోరోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి బీజేపీ పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారని మోదీ అ?న్నారు. వచ్చే వంద రోజులు ఎంతో కీలకమని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారంతా 18వ లోక్‌సభ ఎన్నికలకు ఓటు వేయబోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని మోదీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికల్లో అత్యధిక సీట్లు బీజేపీ గెలుస్తుందని మోదీ తెలిపారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాసే బీజేపీ లక్ష్యమని ఆయన గుర్తుచేశారు. పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి, ప్రతి ఓటరు వద్దకు చేరుకోవాలని సూచించారు. నవ భారత్ నిర్మాణం కోసం అందరం కలిసి పనిచేద్దామని పీఎం మోదీ అన్నారు.

గత పదేళ్లలో దేశ రూపరేఖలు మారాయని ప్రధాని మోదీ అన్నారు. బీజేపీ భారీ మేజార్టీతో మళ్లీ అధికారంలోకి రాబోతోందని తెలిపారు. ఈ పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించానని.. ఇంకా చాలా నిర్ణయాలు తీసుకోవల్సి ఉందన్నారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని.. దేశమే ముఖ్యమని మోదీ అన్నారు. విపక్ష నేత కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 400 స్థానాలు వస్తాయని అంటున్నారని తెలిపారు.

**ప్రధాని అభ్యర్థిగా మోదీ**

రెండో రోజు సమావేశాల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సన్మానించారు బీజేపీ నేతలు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా.. ఆయనకు నిలువెత్తు పూలమాలను వేసి సత్కరించారు. మోదీజీకి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. మోదీని తమ ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు.

## మేడారం భక్తులకు ప్రత్యేక రైళ్లు..

వివిధ ప్రాంతాలనుంచి వరంగల్‌కు 30 రైళ్ల ఏర్పాటు

ఖమ్మం: ములుగు జిల్లా మేడారంలో ఈ నెల 21 నుంచి నాలుగు రోజుల పాటు జరగనున్న సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వరంగల్ వరకు ఈ రైళ్లను నడపనున్నారు. జన్ సాధారణ్ పేరుతో 30 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. పూర్తిగా అన్‌రిజర్వ్‌డ్ కోచ్‌లతో ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. గతంలో రెండు ప్రాంతాల నుండి మాత్రమే ప్రత్యేక రైళ్లు నడిచేవి. ఈసారి సికింద్రాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి నడుపుతున్నారు. అన్ని ప్రధానస్టేషన్లలో రైళ్లను ఆపేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రత్యేక రైళ్లలో 10 రైళ్లు సికింద్రాబాద్-వరంగల్-సికింద్రాబాద్(%వావఎబఅనవతీఘిఝం-ఔతీఘఅస్త్రుశ్రీ- ావఎబఅనవతీఘిఝం%) మధ్య, 8 రైళ్లు సిర్పూర్ కాగజ్‌నగర్ -వరంగల్- సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య, 8 రైళ్లు నిజామాబాద్ - వరంగల్- నిజామాబాద్, రెండు రైళ్లు ఆదిలాబాద్-వరంగల్- ఆదిలాబాద్, మరో రెండు రైళు ఖమ్మం - వరంగల్- ఖమ్మం మధ్య నడుస్తాయని జీఎం తెలిపారు.

**ఖమ్మం నుంచి ప్రత్యేక రైలు**

ఖమ్మం రైల్వే స్టేషన్ నుంచి మేడారం జాతర కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. రైలు నెంబర్ 07021 23న ఉదయం 10 గంటలకు ఖమ్మంలో బయలుదేరి అదే రోజు 12.20 గంటలకు వరంగల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం. 07022న 13.55 గంటలకు వరంగల్‌లో బయలుదేరి అదే రోజు 16.30 గంటలకు ఖమ్మం చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు మల్లెమడుగు, పాపటపల్లి, డోర్నకల్, గుండ్రాతిమడుగు, మహబూబాబాద్, కేసముద్రం, నెక్కొండ, చింతల్‌పల్లి స్టేషన్లలో రెండు వైపులా ఆగుతాయని, ఈ రైళ్లలో సెకండ్ క్లాస్ సిటింగ్ కోచ్‌లు ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు. భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు.

**నేటి నుంచి ఆర్టీసీ బస్సులు**

ఖమ్మం ఖానాపురంహవేలి: భక్తులసౌకర్యార్థం మేడారం జాతరకు ఖమ్మం డిపో నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం కొత్తబస్టాండ్, ఇల్లెందు బస్టాండ్‌నుంచి ఈ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇల్లెందు నుంచి 124, ఖమ్మం నుంచి 30బస్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. జాతర పాయింట్ వద్ద ప్రయాణికులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు. నేటినుంచి 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు. మేడారం జాతర సందర్భంగా కొన్ని పల్లె వెలుగు బస్సులు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల సంఖ్య తగ్గించటం జరిగిందని, ప్రయాణికులు గమనించాలని కోరారు.

## ఐదో రోజుకి చేరిన రైతుల ఆందోళన

## నేడు నేతలతో కేంద్ర మంత్రుల చర్చలు ..

తమ డిమాండ్ల సాధన కోసం పంజాబ్, హర్యానా రైతులు ఢిల్లీ ఛలో కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.. రైతులు చేపట్టిన ఆందోళన నేటికి అయిదో రోజుకి చేరింది.. ఈ నేపథ్యంలో రైతు సంఘాల నాయకులతో కేంద్ర ప్రభుత్వం నేటి సాయంత్రం నాలుగోసారి చర్చలు జరుపనుంది. కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానందరాయ్‌లు నేడు ఛండీగడ్‌లో రైతులతో భేటీ కానున్నారు.

మరోవైపు.. రైతుల ఆందోళనల నేపథ్యంలో హర్యానాలో మొబైల్ ఇంటర్నెట్ సేవలపై నిషేధాన్ని ఫిబ్రవరి 19 వరకు పొడిగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా పోలీసు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఇప్పటి వరకు ఫిబ్రవరి 8, 12, 15 తేదీల్లో రైతులతో జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. పంటల కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ, స్వామినాథన్ సిఫార్సుల అమలు, రైతు కూలీలకు పింఛను, వ్యవసాయ రుణాల మాఫీ వంటివి రైతుల ప్రధాన డిమాండ్లలో ఉన్నాయి.

ఇదిలా ఉండగా.. అయిదు రోజులుగా కొనసాగుతున్న రైతుల ఉద్యమాన్ని సోషల్ మీడియాలో ప్రసారం చేస్తున్న 70 యూట్యూబ్ చానళ్లపై కేంద్రం నిషేధం విధించింది. ఆందోళనకారులు రాళ్లు రువ్వుతూ భద్రతా దళాలను కవ్విస్తున్నారంటూ పోలీసులు వీడియోలను విడుదల చేశారు. ఇక, శంభు సరిహద్దుల వద్దే రైతులు బస చేశారు.

## ఆ విధానం సబబే.. మద్దతు తెలుపుతూ మాజీ రాష్ట్రపతికి జేడీ (యూ) వినతిపత్రం..

%ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ఒకే దేశం - ఒకే ఎన్నికలు విధానానికి వివిధ పార్టీల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తుండగా మరికొన్ని స్వాగతిసున్నాయి.

ఆ విధానం సబబే.. మద్దతు తెలుపుతూ మాజీ రాష్ట్రపతికి జేడీ (యూ) వినతిపత్రం..

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ఒకే దేశం - ఒకే ఎన్నికలు విధానానికి వివిధ పార్టీల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తుండగా మరికొన్ని స్వాగతిసున్నాయి. ఇటీవల బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) కూటమిలోకి తిరిగి వచ్చిన జనతాదళ్ (యూ) ఒక దేశం - ఒకే ఎన్నిక విధానానికి మద్దతు ఇచ్చింది. జేడీ(యూ) మాజీ జాతీయ అధ్యక్షుడు, పార్లమెంటరీ పార్టీ నాయకుడు రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంజయ్ ఝూలతో కూడిన బృందం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో సమావేశమయ్యారు. వినతి పత్రం సమర్పించారు.

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల ఎన్నికలతో పాటు మునిసిపాలిటీలు, పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించరాదని వినతి పత్రంలో పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికలు విడిగా నిర్వహించాలని కోరింది. సుపరిపాలన అందించేదుకు, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఏకకాల ఎన్నికలు ముఖ్యమని అన్నారు. ఎన్నికల ప్రచారానికి సమయం తగ్గుతుందని తెలిపారు. తద్వారా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంపై ఎక్కువ దృష్టి పెట్టవచ్చని కోవింద్ కు ఇచ్చిన వినతి పత్రంలో వివరించారు.

## సీఎం జగన్ ఆ విషయంలో చాలా ధైర్యవంతుడు

గుంటూరు జిల్లా: సీఎం జగన్ చాలా ధైర్యవంతుడని.. కానీ ఆ ధైర్యాన్ని చెడు పనులు చేయడంలో చూపుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ (%జూ×ఘీతీఘఝఖు%) వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విధ్వంసమే లక్ష్యంగా పాలన చేస్తున్నారని మండిపడ్డారు. తనను కాపాడమని జగన్ మోదీ కాళ్లు పట్టుకుంటున్నారని సెటైర్లు వేశారు. పదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను ఏర్పాటు చేయలేదని అన్నారు. ఎల్ఐసీ, స్టీల్ ప్లాంట్ లాంటి దిగ్గజ సంస్థలను అమ్మేస్తున్నారని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్ల మీద సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని నారాయణ అన్నారు.

# 15 మందికి పైగా ఎమ్మెల్యేలు కమల్‌నాథ్ వెంటే..

రెండ్రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్, ఆయన కుమారుడు, పార్లమెంటు సభ్యుడు నకుల్ నాథ్ బీజేపీ తీర్థం తీసుకోనుండటం దాదాపు ఖాయమైంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ సమక్షంలో వీరిరువురూ కమలం పార్టీలో సోమవారంనాడు చేరనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.

న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ రాజకీయాలు కీలక మలుపుతిరగన్నాయి. రెండ్రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ ఆయన కుమారుడు, పార్లమెంటు సభ్యుడు నకుల్ నాథ్ (%ఛీఏఎబశ్రీ చీళీఛ్ర%) బీజేపీ (%దీజీూ%) తీర్థం తీసుకోనుండటం దాదాపు ఖాయమైంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ సమక్షంలో వీరిరువురూ కమలం పార్టీలో సోమవారంనాడు చేరనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. కమల్‌నాథ్‌తో పాటు 15 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఐదుగురు మాజీ ఎమ్మెల్యేలు, ముగ్గురు మేయర్లు బీజేపీలో చేరనున్నట్టు తెలుస్తోంది. తండ్రీకొడుకులిద్దరికీ వారికి కంచుకోటుగా ఉన్న ఛింద్వారాలో ఘనస్వాగతం పలికేందుకు బీజేపీ భారీ ఈవెంట్‌ను నిర్వహించనుంది.

మోదీ, షా, నడ్డాలతో సమావేశం

ఢిల్లీ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో కమల్ నాథ్, నకుల్‌నాథ్‌లు ఆదివారం రాత్రి సమావేశం కానున్నారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ టిక్కెట్




ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం నిరాకరించడం కమల్‌నాథ్ అసంతృప్తికి కారణమని చెబుతున్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ కమల్‌నాథ్ రాజీనామా చేశారు. అప్పట్నించి ఆయన అసంతృప్తితో ఉన్నారని, ఇదే తగిన తరుణంగా బీజేపీలో చేరాలనే నిశ్చితాభిప్రాయానికి వచ్చారని అంటున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని 29 లోక్‌సభ స్థానాల్లో ఒక్క ఛింద్వారా మినహా 28 స్థానాలను బీజేపీ గెలుచుకుంది.

## సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి.. మీడియాని కోరిన సంజయ్ జాజు

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు శనివారం నగరంలో పీఐబీ, సీబీసీ, డీపీడీ, డీడీ, ఏఐఆర్, సీబీఎఫ్‌సీ వంటి తెలంగాణ మీడియా విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. ప్రభుత్వ కమ్యూనికేషన్ విస్తృత వ్యాప్తి, సమర్థవంతమైన వ్యాప్తిని సాధించడానికి అన్ని మీడియా విభాగాల సమన్వయ ప్రాముఖ్యత గురించి వివరించారు.

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు శనివారం నగరంలో పీఐబీ, సీబీసీ, డీపీడీ, డీడీ, ఏఐఆర్, సీబీఎఫ్‌సీ వంటి తెలంగాణ మీడియా విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. ప్రభుత్వ కమ్యూనికేషన్ విస్తృత వ్యాప్తి, సమర్థవంతమైన వ్యాప్తిని సాధించడానికి అన్ని మీడియా విభాగాల సమన్వయ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని మీడియా విభాగాలను ఆదేశించారు.

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంజయ్ జాజు తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయంలోని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కార్యాలయాలని, దూరదర్శన్‌ని సందర్శించారు. అనంతరం బజార్ ఘాట్ నాంపల్లి డివిజన్ గోకుల్ నగర్‌లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర (అర్బన్)-2వ దశలో పాల్గొన్నారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శిస్తూ.. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ఐఈసీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ స్టాళ్లను సందర్శించిన కార్యదర్శి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు.

ప్రస్తుతం తెలంగాణలో రెండో దశ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కొనసాగుతోందని సంజయ్ జాజు అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రధాన ఉద్దేశ్యం.. పౌరులకు విస్తృతమైన సంక్షేమ పథకాల గురించి అవగాహన, సాధికారత కల్పించడమని చెప్పారు. ప్రజలు గణనీయమైన ఆసక్తితో, చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. సామాజిక సంక్షేమం, సమ్మిళితతను ప్రోత్సహించే విధంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సాగుతోందని చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్: భాగ్యనగరం హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత ముప్పై ఏళ్లలో హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం మాజీ సీఎం చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా వారు తీసుకున్న నిర్ణయాలను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌కు ముందుగా ఔటర్ రింగ్ రోడ్డును చంద్రబాబు ప్రతిపాదన చేశారని, దానిని కొనసాగించి చంద్రబాబు పూర్తి చేశారని గుర్తు చేశారు. రీజనల్ రింగ్ రోడ్డును త్వరలో తీసుకోస్తామని, రింగ్ రోడ్డు చుట్టూ ట్రైన్ సదుపాయం కూడా కల్పించబోతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌తో తెలంగాణ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందేలా ప్లాన్ సిద్ధం చేశామని, 2050 మెగా మాస్టర్ ప్లాన్ ద్వారా ముందుకెళ్తామని పేర్కొన్నారు. నానక్ రామ్ గూడలో తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవనం ప్రారంభించిన సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు.

అర్బన్ తెలంగాణ, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని, ఫార్మా సిటీ కట్టలేదని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారని, అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ పక్కన ప్రమాదకరమైన డ్రగ్ తయారీ కంపెనీ ఏర్పాటు చేయడం సరైనది కాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. "ఫార్మా సిటీలో మీరు ప్లాన్ చేస్తే మేము పల్లెలో ప్లాన్ చేస్తున్నాం. 10 నుంచి 15 గ్రామాల్లో ఫార్మాను ప్లాన్ చేస్తున్నామని, ఒకే ప్రాంతంలో 25 వేల ఎకరాల్లో ఫార్మా తీసుకొస్తే నగరం అంత కలుషితం అవుతుందని అన్నారు. ఎవరూ అపోహలకు లోనుకావొద్దని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సూచించారు. " రాజకీయంగా నాకు అవగాహన ఉంది. నిర్మాణ సంస్థలతో చర్చిస్తాం. మేము అంత అపర మేధావులమని భావించి నిర్ణయాలు తీసుకోబోం. అలా నిర్ణయాలు తీసుకుంటే మేడిగడ్డ అవుతుంది. పరిపాలనపై నాకు కొంత సమయం కావాలి. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అవగాహన లేకుండా అనుమతులు ఇస్తూ సంతకాలు పెడితే మాజీ హెచ్ఎండీఏ డైరెక్టర్ బాలకృష్ణ పరిస్థితి వస్తుంది" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ఫిబ్రవరి 18 దేవరకొండ జిల్లా నల్గొండ

ముదిగొండ గ్రామానికి చెందిన నక్క పెద్దయ్య కుమారుడు నక్క రవితేజ (21) నిన్నరాత్రి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వద్ద జరిగిన కారు ప్రమాదంలో మరణించాడు, విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

ముదిగొండ గ్రామంలోనీ వారి స్వగృహానికి వెళ్లి నక్క రవితేజ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరమార్శించారు, ఎమ్మెల్యే వెంటా పి ఏ సి ఎస్ చైర్మన్ జాలే నరసింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా, ఏ ఎం సి మాజీ చైర్మన్ వెంకటయ్య గౌడ్, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఎం ఏ. సిరాజ్ ఖాన్, ఎంపీపీ పార్వతి చందునాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మహా లక్ష్మయ్య, స్థానిక ఎం.వి.సి జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు దుబ్బ చరణ్, బచ్చనోని కోటి యాదవ్, తదితరులు ఉన్నారు.

## మల్దకల్ దేవాలయం దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్



ప్రజా గొంతుక గద్వాల టౌన్........

జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలో ని

ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ .కేశవ్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు శేష వస్త్రంతో పాటు దేవాలయ చరిత్ర పుస్తకం అందజేసి సన్మానించారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాన్ని, ఆశీర్వాదం ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలోనే ఉన్న శివాలయం, నాగదేవతలు, శ్రీ ఆంజనేయ స్వామి తదితరులను దర్శించుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎంఎస్ సోమో కారు టాక్సీ స్టాండ్ యూనియన్



ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ బిఎంఎస్ సోమో కారు టాక్సీ స్టాండ్ యూనియన్ డ్రైవర్ వెంకటేష్ హామీదుల నగర్ వాసి మృతి చెందిన సందర్భంగా ఆత్మకు శాంతి కలగాలని బిఎంఎస్ సుమో స్టాండ్ యూనియన్ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు, చింతల నందకిషోర్ గుప్తా,ఉపాధ్యక్షులు, సయ్యద్ హకారంతో బిఎంఎస్ శంషాబాద్ సోమో కారు టాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో మృతుడు డ్రైవర్ వెంకటేష్ కుటుంబానికి యూనియన్ సభ్యులందరూ కలిసి,20వేల రూపాయలు 50 కిలోల బియ్యం ఐదు కిలోలు నూనె వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఆత్మకు శాంతి కలగాలని ప్రతి ఒక్క డ్రైవర్ కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని సహకరించిన యూనియన్ సభ్యులందరికీ సుమో స్టాండ్ శంషాబాద్ అధ్యక్షులు రాజు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మృతుని కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు

అధ్యక్షులు-కుమ్మరి రాజు,ఉప అధ్యక్షులు-ఎండి ఇబ్రహీం,గుడాల కుమార్,ఉట్ల గిరి,ప్రధాన కార్యదర్శులు-నీలం శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శులు-మామిళ్ళ బాలరాజు,బీర్ల దస్తగిరి,విజయ్ కుమార్,సంఘటన కార్యదర్శులు,పిల్లి లక్ష్మణ్,కొంకర రాజు,కార్యాలయ కార్యదర్శి,ఎండి అమిత్,రాహులపల్లి సురేష్,కోశాధికారి-కుమ్మరి సాయిబాబు సలహాదారులు,కొండ ఈశ్వరయ్య,చుక్క రమణ గౌడ్ కూరగాయల అంజయ్య.

## మద్యం పట్టివేత.. దుకాణ నిర్వాహకుడి పై కేసు



-: చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

-: తరిగొప్పుల ఎస్సై శ్వేత

**తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్:**

మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఇరుమల్ల కోటిలింగం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడని నమ్మదగిన సమాచారంతో శనివారం రాత్రి ఎస్సై శ్వేత పోలీస్ సిబ్బందితో దాడి చేయగా అతని వద్ద కెఎఫ్ లైట్ బీర్లు 6, కె.ఎఫ్ స్ట్రాంగ్ బీర్లు 7, ఐ.బి, ఓ.సి ఫుల్ బాటిళ్లు 3, ఐ.బి, ఓ.సి, రాయల్ స్టాగ్ కోటర్లు 32 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు. వాటి విలువ దాదాపు 8590 ఉంటుందని అన్నారు. మద్యాన్ని సీజ్ చేసి నిర్వహకుడి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో నిబంధన విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఐటిడిఏలో ప్లానింగ్ బోర్డు మీటింగ్

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి:

భద్రాచలం ఐటిడిఏలో జరిగిన జిల్లా ప్లానింగ్ బోర్డు మీటింగ్లో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీటింగ్లో పాల్గొనడం జరిగింది. అటువంటి మీటింగులో తుమ్మల నాగేశ్వరరావు తో కరకట్ట విషయము మరియు తాళి పేరు ప్రాజెక్టు రిపేరు విషయము మరియు గ్రామాలలో వ్యవసాయ రోడ్లు గురించి మరియు చర్ల మండలంలో ప్రతి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పరుచూరి రవికుమార్. జిల్లా కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ ఇందాల గోపాల బుచ్చిబాబు పాల్గొనడం జరిగింది.



## ప్రతిభ పరీక్షలను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలి

### -ఎస్ ఐ హాలియా సతీష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /హాలియా

హాలియా జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి

పదోతరగతి విద్యార్థుల లో భయాన్నిపోగొట్టడంలో ఈ పరీక్ష ఉపయోగ పడుతుంది

హాలియా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా టాలెంట్ టెస్ట్ పరీక్షను హాలియా పట్టణ కేంద్రంలో కొన్ని సెంటర్లలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ ఐ సతీష్ రెడ్డి సార్ హాజరై స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రశ్న పత్రాలు విడుదల చేయడం జరిగింది.

అనంతరం ఎస్ ఐ సతీష్ రెడ్డి సార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కంటే ముందు ఇలాంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు పోరాటాలకే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు నిర్వహించడం. హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులందరూ ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో మంచి పాయింట్స్ సాధించాలన్నారు. విద్యార్థులందరూ శ్రమించి చదివితే విజయం అనేది బానిసవుతుందని పిలుపునిచ్చారు. ఇలాంటి ప్రతిభ పరీక్షల్లో పాల్గొనడం వల్ల ఇప్పటివరకు ఎంత చదివాము ఇంకా ఏవిధంగా చదివితే విద్యార్థులు అనుకున్న గోలు చేరడం కోసం ఉపయోగ పడుతుందో తెలుసుకోని ఆవిధంగా కష్టపడి చదవాలని తెలుస్తుందన్నారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అడ్వాన్సుగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. విద్యార్థులు మత్తు పదార్థాలకు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గుట్కా పాను ఇలాంటి చెడు అలవాట్లను దరిచేరనీయకుండా మంచి క్రమశిక్షణ భావంతో మెలగాలని కోరారు. విద్యార్థులు అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఖచ్చితంగా విజయం సాధించవచ్చు అని చెప్పారు. మన భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ చెప్పినట్టు




కలలను కంటూ సహకారం చేసుకునే విధంగా విద్యార్థుల కృషి ఉండాలని అన్నారు. నల్గొండ పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుండి హాలియా మరియు జిల్లా వ్యాప్తంగా రాసే ఈ పదో తరగతి పరీక్షలలో సుమారు 6000 మంది విద్యార్థులు పాల్గొనడం పదో తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి మంచి పారితోషకాలు అందించడం జరుగుతుంది అన్నారు. విద్యార్థులందరూ ఇప్పుడున్న సమయం మొత్తం పరీక్షల సమయం కాబట్టి సమయాన్ని వృధా చేయకుండా బాగా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరగబోయే పదో తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తూ మీరు పుట్టిన గ్రామానికి మండలానికి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్,కోరే రమేష్ పెద్దూరు మండల కార్యదర్శి సాయి అనుమల అనుముల మండల అధ్యక్షులు దోసపాటి నబీన్ కడారి నాగరాజు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పాడి పరిశ్రమల సహకార సంఘం లిమిటెడ్ మధిర సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ఖమ్మం జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఆదేశానుసారం ది.17.02.2024, టి.టి.డి.సి. ఖమ్మం నందు మధ్యాహ్నం 3 గం.లకు ఇందిరా పాడి పరిశ్రమల సహకార సంఘం లిమిటెడ్, మధిరసమీక్షా సమావేశం %--% జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-ఖమ్మం వారి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో ఇందిరా పాడి పరిశ్రమల సహకార సంఘం లిమిటెడ్-మధిర పాలక వర్గ సభ్యులకు దీని ఏర్పాటు ఉద్దేశం, నిర్మాణం,సంస్థల ఏర్పాటు చేయడం అందులో కొత్త సభ్యుల సభ్యత్వం, వాటాధనం నిర్ణయం చేయడం జరిగింది. ఒక్కో మండలానికి 4000 మంది లబ్దిదారుల కంటే తక్కువ కాకుండా 5మండలాలు(ఎర్రుపాలెం, మధిర,బోనకల్,చింతకాని, మరియు ముదిగొండ)మధిర నియోజకవర్గంలో 20,000 మందిని చేర్పించి ,మండలానికి ఒకటి లేదా మొత్తం నియోజకవర్గానికి ఒకటి సొసైటీని ఏర్పాటు చేసుకోవచ్చు అని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఇందులో సభ్యులుగా ఎస్ ఎహెచ జి సభ్యులు కాకుండా ఎస్ ఎహెచ జి లో లేని సభ్యులు కూడా సభ్యత్వం పొందవచ్చు, ప్రాథమికంగా సంస్థకు పాలు పోసే నియమ నిబంధనలతో యం ఓ యూ చేసుకొని సభ్యత్వం మరియు వాటాధనం కట్టించాలని తెలిపినారు.

ఈ సమావేశం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి- ఖమ్మ అధ్యక్షతన జరిగినది. డి.ఆర్.డి.ఓ. ఇందిరా డైరీ నిర్మాణం, ఉద్దేశ్యం,నిర్వహణ దీనికి కావలసిన మౌళిక వసతుల కల్పనపై సభ్యులకు వివరించడం జరిగింది, ముఖ్యంగా సొసైటి ఏర్పడిన తరువాత సభ్యత్వం, వాటాధనం, అలాగే సభ్యుల సర్వే గతంలో వివిధ ప్రభుత్వ పథకాల నుండి గేదెలను కొన్నవారి వివరములతో 5 మండలాల సెర్ప్ సిబ్బంది, ఎస్ ఎహెచ జి , వి ఓ , యం ఎస్ ప్రత్యేక మీటింగ్లు నిర్వహించుకొని ఈ సర్వేను 24.02.2024 లోపు పూర్తి చేయాలని సెర్ప్ సిబ్బందిని ఆదేశించినారు.

ఈ సమీక్షకు జేడీ అనిమల్ హస్బెండరీ , డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ , ఎల్ డి యం , డి డి యం - నాబార్డ్ , జి యం -ఇండస్ట్రీస్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ ,




తహశీల్దార్ బోనకల్, డైరీ మేనేజర్ , తదితరులు హాజరై ప్రభుత్వం నుండి మరియు వివిధ పథకాల ద్వారా సొసైటి సభ్యులకు ఎలాంటి బెనిఫిట్స్ ఉంటాయి వాటి ద్వారా సబ్సిడి ఎంత వస్తుంది, అనే విషయాలు తెలియజేశారు. అలాగే సొసైటి ఏర్పాటుకు కావలసిన స్థలం బోనకల్ మండలం ఆళ్లపాడు 9.24 ఎకరాల భూమి ఇందిరా డైరీ కి ఉన్నదని తెలిపినారు.

ప్రతి సంవత్సరం డైరీ డెవలప్మెంట్ వారి నుండి సొసైటికి ఇన్ఫ్రాస్ట్రక్చర్, దాని సబ్సిడి 25% ఇవ్వడం జరుగుతుంది అని తెలిపినారు. అలాగే ఇండస్ట్రీ డిపార్ట్మెంట్ వారు ఒక్కొక్క మండలానికి 35% సబ్సిడి మరియు 5% కాంట్రిబ్యూషన్ మరియు 60% లోన్ అవకాశం ఉన్నాయి అని తెలిపినారు, జేడీ ఏ ఎహె మాట్లాడుతూ ఈ సంఘంను సహకార రంగం క్రింద చేయబోతున్నాము, దీనిని సంస్థల నిర్మాణం ద్వారా చేయడం జరుగుతుంది అని వారి తరపున సంస్థకు కావలసిన అన్ని రకాల సబ్సిడి స్కీము లు అందించడం జరుగుతుందని అనిమల్ కేర్ కు కావలసిన సపోర్ట్ , ఆఫీసర్ ని కూడా ఇస్తామని తెలిపినారు .

దీనిపై డి.ఆర్.డి.ఓ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ సహకార సంఘం, ఏర్పాటుకు కావలసిన ముఖ్యమైన పని అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయిలో ఉన్న లైన్ డిపార్ట్మెంట్లతో సమన్వయం చేస్తూ ముందుకు సాగడం జరుగుతుంది, అలాగే దీనికి కావలసిన ముఖ్యమైన పని సర్వే కాబట్టి సెర్ప్ సిబ్బంది మధిర నియోజకవర్గంలోని 5 మండలాల ఏపీఎం లకు తెలియచేస్తు, ఈ సర్వే వచ్చే వారం లోపల జరగాలని ఆదేశించినారు.

ఈ కార్యక్రమానికి డి.ఆర్.డి.ఓ ఆర్.సన్యాసయ్య, అనిమల్ హస్బండరి జాయింట్ డైరెక్టర్ బి.వేణు మనోహర్ రావు, డి.డి.యం. నాబార్డు ఎల్.సుజిత్ కుమార్, ఎల్.డి.మ్. ఎ.శ్రీనివాస రెడ్డి, జి.యం.ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, జిల్లా అగ్రికల్చర్ అధికారి విజయ నిర్మల, ఎస్సీ కార్పోరేషన్ ఈడి.కే.నవీన్ బాబు, విజయ డైరీ మేనేజర్, అదనపు డి.ఆర్.డి.ఓ నీలేష్, డి.పి.యం. దర్గయ్య, ఏ.పి.యం. లక్ష్మణ్ రావు, రాంబాబు, తిరుమల రావు, కల్పన, ఇందిరా డైరీ నుండి అధ్యక్ష కార్యదర్శి,కోశాదికారులు అయిన అన్నపూర్ణ, లలిత కుమారి, వెంకట రమణ తో పాటు 5 మండలాల మండల సమైక్య అధ్యక్షురాళ్ళు మరియు ఇందిరా డైరీ కార్యనిర్వాహక సభ్యులు, తదితరులు హాజరైయ్యారు.

## శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామికి గద్వాల పట్టు వస్త్రాలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్.................

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల కేంద్రంలోని శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి 27 వరకు జరుగుతున్నందున స్వామివారికి పద్మశాలి సంఘం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గద్వాల పట్టు వస్త్రాలను తయారుచేసి స్వామివారికి సమర్పించేందుకు చేనేత కార్మికులు ఈ ఏడాది నుండి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి వెంకన్నకు గద్వాల నుండి ఏరువాడ జోడు పంచలు ప్రతి సంవత్సరం నియమని ష్టాలతో తయారుచేసి పంపుతుండగా ప్రస్తుతం శ్రీ చెన్నకేశవ స్వామి వారికి కూడా నియమ నిష్టాలతో ఏడాది నుండి విద్వతు గద్వాల శ్రీ భూలక్ష్మి శ్రీ చెన్నకేశవ స్వామి పట్టు వస్త్రాలు పంచలు నామకరణంతో కోటలోని శ్రీ రామాలయంలో చేనేత కార్మికులు మగ్గంపై నేసి వాటిని స్వామివారికి సమర్పించనున్నట్లు పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అక్కల శాంతారామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగండ్ల శ్రీహరి ,సాకరామం, దిద్ది వెంకటేష్ ,అక్కల సురేష్, కొంగరి వినయ్, కొంగరి రుక్మాంగదర్, గడ్డం రఘు, భోగం తాయేశ్వరి ,శ్రీరామ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి




ప్రజా గొంతుక గద్వాల టౌన్:

గద్వాల పట్టణం లో డికె. బంగ్లా లో బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవ దాస్ ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి హాజరై య్యారు.

**ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ**

విశ్వకర్మ యోజన స్కీం కింద 18 రకాల చేతి వృతుల వారు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారో అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 136 సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ప్రవేశపెట్టారని అవి ప్రతి ఒక్కరు సద్వినియోపరుచుకోవాలని కోరారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీలను తక్కువ చూపు చూసిందని కానీ నరేంద్ర మోడీ నాయకత్వంలో 27మంది ఓబీసీలకు మంత్రి స్థానం కల్పించాలని అన్నారు.

దేశంలో పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం ఆలోచించే నాయకుడు ప్రధానమంత్రి మోడీ అని అన్నారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి ఫ్రీగా రేషన్ బియ్యం ఇచ్చారని, ఫ్రీ వ్యాక్సిన్ అందజేసి ఎన్నో దేశాలకు ఎగుమతి చేశారని పేర్కొన్నారు .కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ 2017 లో గుడిసె లేని ఇల్లు చూడాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేశారని అన్నారు.

నరేంద్ర మోడీ నాయకత్వంలో అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకున్నామని భారతీయ జనతా పార్టీ తరపున జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నుంచి 400 మంది రామ మందిరం దర్శనానికి భారతీయ జనతా పార్టీ అవకాశం కల్పించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి గద్వాల నియోజకవర్గ కన్వీనర్ రామాంజనేయులు, బిజెపి నియోజకవర్గ నాయకుడు బలిగేర శివారెడ్డి, బిజెపి నాయకులు నరసింహ, బిజెపి బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి వెంకటేష్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా మీడియా ఇంచార్జ్ చిత్తారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదన్ రావు పల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు శంకుస్థాపన ప్రారంభోత్సవం

**-పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు జిల్లా చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**



దోమ మండల పరిధిలోని అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా వచ్చి మొట్టమొదటిసారిగా ఉధన్ రావు పల్లి గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన గౌరవ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు వికారాబాద్ జిల్లా చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అంతర్గత సీసీ రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది సునీత మహేందర్ రెడ్డి ఒక్క మాటతో తను నేను కాంగ్రెస్ లో చేరిన తరువాత మొట్టమొదటిగా దోమ మండలంలో ఉదన్ రావు పల్లి గ్రామంలో శంకుస్థాపన చేయడం జరుగుతుంది కాబట్టి నేను మీకు ఎల్లవేళలా మీ గ్రామానికి ప్రతి విషయంలో ముందుంటానని తెలియజేయడం జరిగింది అదేవిధంగా గ్రామపంచాయతీ నూతనంగా కావాలని గ్రామ పెద్దలు కోరగా తప్పనిసరిగా అవకాశం వచ్చిందంటే దోమ మండలంలో ఉధన్ రావు పల్లి పేరు ముందంజలో ఉంచుతామని తను మాటివ్వడం జరిగింది పరిగి నియోజకవర్గంలో 20 .కోట్ల పందుని ఈరోజు రిలీజ్ చేయడం ఎంతో సంతోషకరమని తను రామూనన్నతో తెలియజేస్తూ వెనుకబడిన గ్రామాలకు ముందుండాలని సహకరించాలని తెలియజేసింది అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ముందుగా నిర్మించిన కాకుండా నూతనంగా సిసి రోడ్లు ఎక్కడైతే లేకుండా ఉన్నాయో అక్కడ ప్రిఫరెన్స్ ఇవ్వండి ఆ తరువాత ఎక్కడైతే బాగులేవో అక్కడ ప్రిఫరెన్స్ ఇవ్వండి గ్రామాలలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేస్తూ ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ రాఘవేందర్ రెడ్డి ,ఎంపీటీసీ విజయగోపాల్ గౌడ్ ,దోమ ఎంపిటిసి అనిత యాదయ్య గౌడ్ , సెక్రటరీ చంద్రశేఖర్ ,ఏఈ, మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి గ్రామ యువ నాయకులు కృష్ణ , పి, రమేష్ గోపాల్ ,రమేష్ , బురాన్, జీ నర్సింలు, బి యాదగిరి ఆంజనేయులు, గ్రామ కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిరపట్టణ వాస్తవ్యులు వేమూరు సునీల్ ( రిటైర్డ్ జి ఎస్ టీ ఓ )సతీమణి వేమూరి నాగరాణి మూడవ వర్ధంతి సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాసా కేంద్రం నందు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు మాట్లాడుతూ వేమూరి నాగమణి పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని అలాగే అన్న వితరణ చేసిన సునీల్ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసి మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థించినారు. ఈ కార్యక్రమంలో సునీల్ బావమరిది వంకాయలపాటి వెంకటేశ్వరరావు స్కూల్ అసిస్టెంట్ ( దెందుకూరు) రమాదేవి( పి ఈ టి మాటూరు ) పాల్గొన్నారు. జ్ఞాపకార్థ కూడికలు పెండ్లి రోజులు పుట్టినరోజులు జరుపుకోదలచిన వారు మా ఆశ్రమ నందు జరుపుకొని మా సేవా సదానానికి మరియు దివ్యాంగులకు మానసిక వికలాంగులకు తోడ్పాటు నందించాలని కోరుతూ. ఇట్లు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం మధిర 8328226423.

# జాతరకు వెళ్లే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించండి

**కొత్తగూడెం బస్టాండులో మేడారం జాతర బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే**

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 18 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం )



మేడారం జాతరకు వెళ్లే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ రవాణా వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకాన్ని కలిగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్లో మేడారం జాతరకు ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రత్యేక బస్సులను ఆదివారం కూనంనేని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి సేవా శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జాతరకు 140 బస్సులు ఏర్పాటు చేసినప్పటికి భక్తుల రద్దీ పరిగణలోకి తీసుకొని స్థానికంగా ఉండే ప్రైవేటు బస్సులను అద్దెప్రాతిపదికన వినియోగించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణ పాంగణంలో ముమ్మరంగా పారిశుధ్యపనులు చేపట్టడంతోపాటు విద్యుత్, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. డిపో అధికారులతోపాటు, సిబ్బంది వారం రోజులపాటు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని తద్వారా మేడారం జాతరకు ఉత్తమ సేవలందించిన డిపోగా పేరుతేవాలని సూచించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకంలోని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మేడారం జాతర ప్రత్యేక బస్సులకు కూడా అమలు చేయడం అభినందనీయమని, ఈ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి నష్టపోవద్దని, సురక్షిత ప్రయాణంకోసం ఆర్టీసి సేవలను ఆశ్రయించాలని కోరారు. కొత్తగూడెం డిపో పరిధిలో 30 ఆర్టీసి సంస్థ బస్సులు మరో 34 ప్రైవేటు బస్సులు ప్రయాణ సేవలు అందిస్తున్నాయని, వీటి సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తానన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, డిపో మేనేజర్ వెంకటేశ్వర్రావు, ఫోర్మెన్ రాంబాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సునిత, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జర్పుల ఉపేందర్, యు.హరీష్, నాయకులు గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుక కార్యక్రమంలో చంద్రుగొండ బి ఆర్ ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్



**ప్రజా గొంతుక ఫిబ్రవరి 18 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**

అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం,వెంకటయ్య తండా పంచాయితీ,వంక నెంబర్ గ్రామానికి చెందిన బొర్రా రవీందర్ విజయ దంపతుల కుమార్తె ఓణీల వేడుక కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా గిరిజన నాయకులు చంద్రగొండ బి ఆర్ ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ,గుగులోత్ శ్రీనివాస్ నాయక్ గడ్డం శ్రీను,ఈ కార్యక్రమంలో వెంకటయ్య తండా బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న నాయక్,ఇస్లావత్ శివాజీ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బానోత్ భాను ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో తిరువూరు క్రాస్ రోడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దేవిశెట్టి రంగారావు, యర్రగుంట రమేష్, మాదాల రాంబాబు, గూడూరు నరసింహారెడ్డి, కోట జయరాజు, కొమ్ము శ్రీను, గద్దాల యశోద, పూర్ణకంటి విజయారాణి, నాగేంద్ర, సోమా రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాంప్రదాయ సభ్యుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లో రక్తదాన శిబిరం



ప్రజా గొంతుక న్యూస్:

ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణము లక్ష్యంగా శ్రీ సాంప్రదాయ సభ్యులు అత్యవసరములో ఉన్నవారిని ఆదుకోవడానికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందని సంగారెడ్డి జిల్లా శ్రీ సాంప్రదాయ నిరీక్షకులు అశోక్ అన్నారు. ఆదివారం నాడు నారాయణఖేడ్ ప్రభుత్వ వైద్యశాలలో జగద్గురు నరేంద్ర చార్య మహారాజ్ ఆచార్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికంతో పాటు సామాజిక సేవలో నిరంతరం శ్రీ సాంప్రదాయం కృషి చేస్తుందన్నారు. గత ఏడాది వందమంది రక్తదాతలు రక్తదానం చేయగా ఈసారి కూడా రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ సాంప్రదాయ కార్యకర్తలు రజిని,చంద్రశేఖర్, నరేష్ యాదవ్ ,నగేష్ సేట్,దేవదాస్, బసవరాజ్ , సంతోష్ కుమార్, అశోక్,రాజు, తోపాటు వైద్య సిబ్బంది రాజేష్ సత్యం తదితరులు పాలుపంచుకున్నారు.

## ఒరిస్సా నుంచి గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి




ఒరిస్సా ప్రాంతం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మీదుగా హైదరాబాద్ మూడు లక్షల విలువైన గంజాయి అక్రమ రవాణా ను పోలీసులు పకడ్బందీగా వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న ఒరిస్సాకు చెందిన ఇద్దరి నిందితులను అదుపులో తీసుకున్నారు. ఒడిశాకు చెందిన జ్ఞానేశ్వర్ పూజారి, సత్యముజ్జి తమ స్వరాష్ట్రం ఒరిస్సా మల్కనగిరి నుంచి మూడు లక్షల రూపాయల విలువైన 12 కేజీల గంజాయిని తెలంగాణ రాష్ట్రం భద్రాచలం నుంచి ఇల్లందు మీదిగా ఆర్టీసీ బస్సులో తరలించేందు కు ఇల్లందు కొత్త బస్టాండ్ ప్రాంతంలో అనుమానంతో కనిపించగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై అప్పారావు సిబ్బంది అదుపులో తీసుకున్నట్టు సీఐ కరుణాకర్ తెలిపారు. వీరు స్వరాష్ట్రం ఒరిస్సా నుంచి గంజాయి సేకరించి వయా భద్రాచలం,ఇల్లందు మీదుగా హైదరాబాద్లో విక్రయించేందుకు వెళ్తున్నట్లు సీఐ టి. కరుణాకర్ తెలిపారు. సమావేశంలో పట్టుకున్న గంజాయి నిందితులను ప్రదర్శించిన పోలీసులు వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## సీసీ కెమెరాల నిఘాలో మేడారం జాతర



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

ఈనెల 21 నుంచి జరిగే మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈనెల 18 నుంచి 26 వరకు వివిధ ప్రాంతాల నుంచి 6,000 బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. 55 ఎకరాల్లో తాత్కాలిక బస్టాండ్, సుమారు 4,800 సీసీ కెమెరాలు, 5,600 మరుగుదొడ్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక మీడియా సెంటర్, కమాండ్ కంట్రోల్ రూమ్, విద్యుత్ కోసం ప్రత్యేక సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఐటీడీఏ సమావేశాలు సకాలంలో జరపండి

**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 18 / :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (భద్రాచలం) ప్రతి మూడు నెలలకు జరగాల్సిన పాలక మండల సమావేశాన్ని ఏళ్లు తరబడి జరపడం లేదని ఇకనుంచి అయినా సమయానికి గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఐటిడిఏ పాలక మండల సమావేశాన్ని నిర్వహించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ లో నిర్వహించిన పాలకమండలి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు ఐటిడిఏ పరిధిలోని అనేక ఏజెన్సీ మండలాల్లో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు పోడు భూములకు పట్టాలిచ్చి నప్పటికీ సాగు చేసుకునేందుకు బోరు బావులు వేసుకోవడానికి అటవీ శాఖ అనుమతులు రావడంలేదని దీనిపై ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించాలని కోరారు. అటవీ అనుమతులు మూలంగా అనేక అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని ప్రతి దానికి రూల్స్ అనకుండా సమన్వయముతో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కొంత వెసులుబాటు అవసరమని ఆ దిశగా చొరవ చూపాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎన్ ఎ సి సెంటర్ ఏర్పాటు కోసం కసరత్తు చేస్తున్న తరుణంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సెంటర్ ఏర్పాటుకు చరవచూపటం అభినందనీయమని అన్నారు.




## రైతన్న కష్టం తీరేదేప్పుడు

ప్రజా గొంతుక :
రంగారెడ్డి జిల్లా బ్యూరో

అందరూ ఆనందంగా బ్రతికితే
నీవు భూమిని నమ్ముకొని బతుకుతావు
అందరూ తమ కోసమే బ్రతుకుతే
నీవు అందరికోసం బ్రతుకుతావు
అందరు గుడిలో దేవుని పూజిస్తే
నీవు భూమాతను పూజిస్తావు
అందరూ డబ్బు కోసమే పని చేస్తే
నీవు మా అందరి ఆకలి తీరుస్తావు
ప్రాణాన్ని పణంగా పెట్టి పంటలు పండిస్తావు
చెమట చుక్కలను చిందిస్తూ
భూమిని సేద్యం చేస్తావు
భూమి నుండి పంటలు పండిస్తావు
నీవు పస్తులు ఉండి అందరి ఆకలిని తీరుస్తావు
కరువు కాటకాలతో యుద్ధం చేస్తావు
పండిన పంటకు మద్దతు ధర వస్తుందో
రాదోనని ప్రతిరోజు భయపడతావు
అందరి కడుపులు నింపాలని ఆరాటపడతావు
నీ కష్టం తీరలేదని బాధపడతావు
ఇకనైనా రైతుల బతుకులు మారాల్సిందే
ప్రభుత్వాలు రైతులకు మద్దతుగా నిలవాల్సిందే
జై కిసాన్ అంటూ రైతు ప్రభుత్వం అనడం కాదు
రైతు కష్టం అర్థం చేసుకొని అందరం అండగా,తోడుగా నిలవాల్సిందే
రైతు కష్టానికి ఫలితం ఇవ్వాల్సిందే
రైతు కళ్ళల్లో ఆనందం చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే
రైతన్న వందనం ఓ రైతన్న వందనం

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శిగా రఘునాథ్ రెడ్డి ఎన్నిక

//ప్రజాగొంతుక న్యూస్// ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి// ఫిబ్రవరి 19//



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో ఆదివారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం జరిగింది. ఈ ఎన్నికలకు రాష్ట్ర ఒలింపిక్ సంఘం తరుపున ముఖ్య పరిశీలకులుగా రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి మల్లారెడ్డి వ్యవహరించగా జిల్లా క్రీడా ప్రాధిక సంస్థ పరిశీలకునిగా రాజేష్, ఎలక్షన్ అధికారిగా న్యాయవాది నిమ్మతి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ ఎన్నికలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల బాధ్యులు పాల్గొని క్రొత్త జిల్లా ఒలంపిక్ సంఘం కమిటీని ఎన్నికల పరిశీలకుల ముందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల అధికారి నూతనంగా ఎన్నిక కాబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ సంఘం కమిటీని ప్రకటించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ గా డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, కే పార్థసారథి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఆర్ నారాయణ రెడ్డి, అధ్యక్షులుగా బి గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పిన్నింటి రఘునాథ్ రెడ్డి, కోశాధికారిగా కనపర్తి రమేష్, ఉపాధ్యక్షులుగా ఈ రాంచందర్, ఎన్ శ్రీధర్ రెడ్డి, ఎం సాంబమూర్తి, యు చంద్రమోహన్ గౌడ్, ఎం శ్రీనివాస్, కే చంద్రయ్య,

జాయింట్ సెక్రటరీలుగా పుల్లూరి సుధాకర్, సుకుమారా ఫ్రాన్సిస్, బి రమేష్, దుర్గం శేఖర్, కే పాండు నాయక్, కే శ్రీనివాసరాజు,

ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఈ మారయ్య, లింగంపల్లి శరత్ బాబు, బి శ్రీనివాస్ గౌడ్, డి దేవేందర్, ఎన్ హరిచరణ్, భూమన్న, ఈశ్వర చారి, మహేందర్ సింగ్,

ముఖ్య సలహాదారుడుగా కే సుదర్శన్ గౌడ్, సలహాదారులుగా బి బాబురావు, పరిమళ, న్యాయ సలహాదారులుగా చిట్ల రమేష్, నిమ్మతి శ్రీనివాస్, టెక్నికల్ సలహాదారుడిగా ఎండి నజీర్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామ మాజీ సర్పంచ్ మరియు పాలక మండలి సభ్యులకు ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం మోటమర్రి గ్రామం నందు మోటమర్రి గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి ఇందు ని మరియు వారి పాలక మండలి సభ్యులను గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానం చేయడం జరిగినది. ఈ సమావేశంలోని గ్రామ సర్పంచి శ్రీమతి కేతినేని ఇందు పాల్గొని మాట్లాడుతూ అనేక కార్యక్రమాల్లోని ప్రజలు మరియు పాలకవర్గ సభ్యులు నాకు చేదుడు వాదోడుగా ఉండబట్టి వారి పూర్తి సహాయ , సహకారంతోని నా చేతనైనంతవరకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేశానని తెలిపారు.అదేవిధంగా బలవంతపు నరసింహారావు మరియు చిలుకూరి అప్పారావు గ్రామ సర్పంచ్ మరియు పాలకమండలీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వారు గ్రామాభివృద్ధికి మంచి కృషి చేశారని ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు.అదే విధంగా ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు కూడా గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ ఉప సర్పంచ్ శేషగిరిరావు పాలక మండలీ సభ్యులు చేసిన కృషిని కొనియాడుతూ సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాటిబండ్ల విజయకుమార్ నంద్రు విశ్వనాథం పేరబత్తిని రత్నాకర్ బలవంతపు నరసింహారావు కన్నేపోగు ప్రభాకర్ రావు చిలుకూరి అప్పారావు కన్నె పోగు నాగరాజు దాసు అశోక్ గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలందరూ కూడా పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## శివుడికి అభిషేకం చేసిన శివస్వాములు

ప్రజా గొంతుక గద్వాల టౌన్..



గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో దేవాలయంలో మన్నాపురం రూప సంపత్ కుమార్ దంపతులు శివస్వాములతో కలిసి బోలో శంకరుడైన శివుడికి పంచామృతాలతో, పండ్ల రసాలతో, విభూదితో ఇలా రకరకాల అభిషేకాలు నిర్వహించారు. శివ స్వాముల శివ నామస్మరణంతో ఆ ప్రాంత మారు మోగింది.అనంతరం మధ్యాహ్నం శివస్వాములకు అన్నదాన కార్యక్రమం (భిక్ష) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి. మల్లన్న(గురుస్వామి),దర్శల్లి,ధరూర్ రవి, సీతారాములు, గోపిరెడ్డి, కె .రవి, చిన్న కిష్టన్న, రవి,గవ్వల సీతారాములు, కిష్టన్న, పరుశ,సాయి,మున్నా,ఈశ్వర్, ఆంజనేయులు,రాజు,సవారన్న తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మ లో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దార బాలరాజు తల్లిగారు ధారా నాగరత్నం దశ దినకర్మలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దార నాగరత్నం కి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనాథని కుమార్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్ టీవీ రెడ్డి,షేక్ జహంగీర్, పగిడిపల్లి డేవిడ్, జింకల కోటేశ్వరరావు, సిద్ధం శెట్టి సందీప్, మైలవరపు చక్రి, బాహాటం శ్రీనివాసరాజు, రామారావు సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి మొదలవారు పాల్గొని నివాళులర్పించారు.

## పల్లు వివాహ వేడుకలో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు



ప్రజా గొంతుక /గోదావరిఖని ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం కేంద్రంలోని గుండారం గ్రామములో రాచకొండ రమ్య శ్రీ సాయికుమార్ వివాహ వేడుకల్లో, గుండారం గ్రామములో జంగిలి నర్సయ్య కుమార్తె వివాహ వేడుకల్లో అలాగే తెనుగుపల్లే లో తాల్ల రూప రాజశేఖర్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను దుద్దిల్ల శ్రీను బాబు ఆశీర్వదించారు, అలాగే సత్యనారయణ శర్మ మనువడి ఉపనయం కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కటుకం గణేష్ కు జీర్డ్స్ సేవా పురస్కార్ అవార్డు ప్రధానం



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ కు వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు చల్మేడ లక్ష్మి నరసింహ రావు చేతుల మీదుగా ప్రధానం చేశారు.భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలోని రేడ్డిస్ ఫంక్షన్ హాల్ లో శనివారం నాడు జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ 17వ వార్షికోత్సవం సందర్భంగా జీర్డ్స్ సేవా పురస్కార్2024 అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో గత 17 సంవత్సరాల నుండి రక్తదాన ఉద్యమాన్ని నడిపిస్తూ, ఇప్పటివరకు 4,250 మందికి రక్తదాతలతో రక్తం అందించి, రక్తం అవసరం ఉన్న పేషంట్లకు, రక్త దాతలను అందుబాటులో ఉంచుతూ, రక్తాన్ని సమకూర్చినందుకు, రక్తదాన విభాగంలో విశేష ఉత్తమ సేవలు అందించినందుకు, సేవా పురస్కార్ అవార్డు దక్కింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చల్మేడ లక్ష్మి నరసింహ రావు,జడ్ పి వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, అంగడి ఆనంద్, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చారిత్రాత్మక నిర్ణయం



కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు మహేందర్

**ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి**

కులగణన అనేది చారిత్రాత్మక నిర్ణయం అని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు మహేందర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మీడియాతో మాట్లాడుతూ శాసనసభలో బిసి సంక్షేమశాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన కులగణన తీర్మానానికి ఏకగ్రీవ తీర్మాణం ఆమోదం చెందడం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తొలిమెట్టు అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భీమదేవరపల్లి మండల ప్రజల తరుపున స్వాగతిస్తున్నాయన్నారు. శాసనసభలో బిసి బిల్లు ప్రవేశపెట్టి ఆమోదానికి కృషి చేసిన ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా కులగణన చేపట్టడం శుభపరినామమన్నారు.

# మేడారం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## - బీజేపీ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్,జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప



ప్రజా గొంతుక ప్రతినిధి/ములుగు/మేడారం:

దక్షిణాసియాలోని రెండవ కుంభమేళగా పేరుగాంచిన ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే శ్రీ మేడారం సమ్మక్క- సారక్క జాతరను గిరిజన ఆచారాలు సంప్రదాయాల బద్ధంగా నిర్వహించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసిందని డోర్నకల్ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ ,జనగామ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం ఉదయం మేడారంలో సమ్మక్క- సారళక్కల గద్దెలను తన మిత్ర బృందంతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానికులతో మరియు మరియు దేవాలయ అభివృద్ధి బోర్డ్ సభ్యులతో మాట్లాడుతూ ఢిల్లీలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సమ్మక్క- సారలక్కర పేర్ల మీద గిరిజన యూనివర్సిటీ తో పాటు ఆధ్యాత్మిక పర్యాటక శోభ అభివృద్ధి చెందే విధంగా టూరిజం కారిడార్ ను అభివృద్ధి చేస్తుందని అన్నారు.

**భారతీయ సాంస్కృతిక పునర్జీవనం రామప్ప దేవాలయం....**

గొప్ప చారిత్రాత్మక అద్భుత కళాఖండం రామప్ప దేవాలయం.కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ ప్రత్యేక చొరవతో 2021లో ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు లభించడం మనందరికీ గర్వకారణం అని బిజెపి డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్,జనగామ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బెజాడి బీరప్ప గారు అన్నారు.ఆదివారం తొలి పొద్దు వేకువ జాములో రామప్ప దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

# బిసి కులగణన ఓ చారిత్రాత్మిక ఘట్టం

సంచార జాతులతో పాటు అందరికీ సమన్యాయం జరగాలి
దామాషా ప్రకారం రాజకీయవాట దక్కాల్సిందే
బీసీ కులగణన బిసిలు చేసుకున్న అదృష్టం
దేశంలోనే బిసి కులగణన చేపట్టిన రాష్ట్రం తెలంగాణ
అంబేద్కర్, పులే ఆషయాలను సార్ధకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
ఏకగ్రీవ తీర్మానానికి సహకరించిన ప్రతిపక్ష పార్టీల నేతలకు ధన్యవాదాలు
మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్



ప్రజా గొంతుక న్యూస్‌గండీడ్ ఫిబ్రవరి 18
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం

అసెంబ్లీ లో బిసి కులగణన అంశం పై ఏకగ్రీవ తీర్మానం చేయడం ఓ చారిత్రక ఘట్టమని, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న సాహసోపిత నిర్ణయానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతివ్వడం శుభ శూచకమని బిసి విద్యార్థి సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్. ఆయన మాట్లాడుతూ పులే స్పూర్తితో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అణగారిన కులాల అభ్యున్నతికి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లను తెచ్చారన్నారు. బిసి కులగణన అంశం అసెంబ్లి లో ఏకగ్రీవ తీర్మానం కావడం బిసి లు చేసుకున్న అదృష్టమని, బిసి ల పోరాట పలితంగా రాహూల్ గాంధీ ఆశయాల సాధనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి కులగణన చేపట్టి బిసిలపై తమకున్న ప్రేమను చాటారాన్నారు. దామాషా ప్రకారం సంచార జాతులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని ఆదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీలలో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దేశంలోనే బిసి కులగనన చేపడుతున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి బిసి లంతా సంతోషంగా ఉన్నారన్నారు. ఎంతో కాలంగా బిసి కుల సంఘాలు చేసిన పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి వచ్చిన తరువాత ఫలితం దక్కిందన్నారు.

# పోచమ్మ తల్లీ.. సల్లంగ చూడు..







-అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు
ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

అమ్మా బెలైల్లినాదో తల్లీ బెలైల్లినాదో.. అంటూ పోచమ్మ తల్లిబోనాల పండుగను జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,ఎద్దుగూడెం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. దప్పులదరువులు, శివసత్తులపూనకాలమధ్యబోనాలఊరేగింపులుఅంగరంగవైభవంగానిర్వహించారు .బోనాలఊరేగింపులోసందడినెలకొంది.భక్తులుఅమ్మవారినిభక్తిశ్రద్ధలతోకొలిచారు. వర్షాలు పుష్కలం కురవాలని, పాడి, పంట బాగుండాలని, పిల్లాపాపలను చల్లగాచూడాలని అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. అమ్మవారి గుడి వద్ద అమ్మవారి వేషధారణలో భక్తులను స్వయంగాఅమ్మవారువచ్చినట్లుగావేషధారణలో దర్శనమిచ్చారు .ఈ సందర్భంగా ఎద్దుగూడెం ప్రజలు పాల్గొన్నారు.

## మేడారం జాతర మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాగొంతుక న్యూస్/ములుగు/ ప్రతినిధి:కె అనిల్ కుమార్.



ములుగు : సోమవారం మేడారం లో రెవెన్యూ ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి అమ్మవార్ల గద్దేల ప్రంగణలను , హరిత హొటల్ , ఆర్టీసీ బస్టాండ్ , చిలకల గుట్ట పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, ప్రోటోకాల్ అధికారి రాజ్ కుమార్,స్థానిక ఎమ్మార్వో రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 1996-97 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలం లోని ఓబుల్ కేశపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 1996 -97 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు.నాడు విద్యాబుద్ధులు నేర్పి సమాజ అధ్యయనానికి బాటలు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.పూర్వ విద్యార్థులందరూ తమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయ ఆలింగనాలతో భావోద్వేగాలకు లోనయ్యారు.జీవితంలో ఎన్ని కష్టనష్టాలు వచ్చినా స్నేహం విలువ గొప్పదని చాటారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ బేజాడి బీరప్ప మరియు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొంగులేటి వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో మాజీ జెడ్పిటిసి అంజి,మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్



ప్రజా గొంతుక ఫిబ్రవరి 18 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి:కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన.వివాహ రిసెప్షన్ వేడుకల్లో దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ములకలపల్లి మండల మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ వివాహ రిసెప్షన్ వేడుకల్లో హాజరైన జగన్నాథపురం ఎంపీటీసీ సున్నం సునీత ముకమామిడి ఎంపీటీసీ తాటి తులసి మండల కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతిరెడ్డి,శనగపాటి రవి,గుంట్రు సాయి వివాహ రిసెప్షన్ వేడుకల్లో హాజరైన ములకలపల్లి మండల పాత్రికేయులు ఈసం విజయ్ గంట వెంకటేశ్వర్లు గడ్డం వెంకటేష్ గంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య కు బయలు దేరిన జనగామ వాసులు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో భక్తులు ప్రత్యేక రైలు ద్వారా అయోధ్య కు బయలుదేరుతున్న సంధర్బంగా జనగామ పట్టణంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక ట్యాగులు పంపిణీ చేయడం జరిగినది.తదుపరి అయోధ్యకు వెళ్ళు ప్రత్యేక ట్రైన్ ను స్థానిక మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప,నాయకులు గుజ్జుల నారాయణ,దేవర ఎల్లయ్య,క్రాంతి,కార్తీక్,గోధుమల అశోక్,జంగా నరసింహారెడ్డి,నవీన్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్ కే సర్వర్



ప్రజా గొంతుక/ న్యూస్/ షేక్ షాకీర్/నాగార్జునసాగర్/ నియోజకవర్గం /మదారి గూడెం

నల్లగొండ జిల్లా అనుముల మండలం మదారి గూడెం లో నివసిస్తున్నటువంటి షేక్ సాబేర కి అనీవార్య కారణాలవల్ల ఆటో మీదినుండి కింద పడటం వలన దెబ్బలు తగలడంతో తన వంతు సహాయంగా మదారి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్కే సర్వర్ ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్కే ఇబ్రహీం ఎస్ కే శర్ఫుద్దిన్ ,ఎస్ కే జలీల్, కాకునూరి సైదులు, చెన్ను లక్ష్మారెడ్డి ,రిక్కల కర్ణాకర్ రెడ్డి గడ్డం శ్రీను ఎస్ కే జానీ,ఎస్.కె ఖాజా పాషా ,రావుల శంకర్, ఎడవెల్లి అంజి, సీత ముత్తయ్య ,సీతా పవన్,దండు కోటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# విరబూసిన మోదుకు పువ్వు



**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

కాల మహిమ ఎప్పుడు ఎలా మారుతుందో ఎవరికి ఎరుక. ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు ఎలా మారుతాయో తెలియదు.తెలుగు కాలమానం ప్రకారము ఉన్న ఆరు ఋతువులలో చివరి ఋతువు శిశిర రుతువు. తెలుగు నెలలో చివరి నుండి రెండో నెల మాఘ మాసం.ఈ శశిర రుతువు మాఘమాసం కాలంలో అడవిలోని చెట్లకు ఆకులు రాలడం సహజం. ఆకులు రాలిపోతూ అడువంతా వెలవెలబోతుంది.చూడటానికి చెట్టుకు ఆకులు లేని రెమ్మలు మాత్రమే కనబడుతుంటాయి. ఈ ప్రకృతిలోనే భిన్నంగా కనబడుతుంది మోదుగు చెట్టు.అన్ని చెట్లు పువ్వులు, ఆకులు లేకుండా మొడుగా కనబడితే మోదుగ చెట్టు మాత్రం ఈ సమాజంలో లేత ఎరుపు వర్ణంలో విరబూసిన పూలతో కనబడుతూ అందంగా, ఆకర్షణీయంగా కనబడుతుంది.ఆడవంతా ఆకులు రాలి వేలవేల పోతున్న సమయంలో మోదుగు చెట్లు పువ్వులు పూసి అడవి అందాలను పులకింప చేస్తుంది.ఎంతైనా మోతుకు చెట్టు ప్రత్యేకతనే వేరబ్బా అంటున్నారు పల్లె ప్రజలు.

# కళ్లెం లో ఆత్మీయ సన్మాన వీడ్కోలు సమావేశం

**లింగాలఘణపురం/ప్రజాగొంతుక న్యూస్**





కళ్లెం గ్రామ పంచాయతీ పాలక వర్గం 5సంవత్సరాల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ యువకులు, గ్రామ ప్రజలు ఆదివారం "ఆత్మీయ సన్మాన వీడ్కోలు సమావేశ" కార్యక్రమం ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ అయిన తిప్పారపు ఈరమ్మ ని, ఉప సర్పంచ్ శివరాత్రి మల్లేశం, వార్డ్ మెంబెర్స్ ను, కోఫ్టెడ్ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.సమావేశం లో మాజీ ఎంపీటీసీ తాటిపాముల లావణ్య రమేష్, మబ్బు సత్యనారాయణ, ఏలే శ్రీను మాట్లాడుతూ...గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు కలిసి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసారని గ్రామంలో ఎప్పటి నుంచో ఉన్న మంచి నీటి సమస్యను అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో తీర్చడమే కాకుండా కరోనా సమయంలో సొంత కర్చులతో గ్రామ ప్రజలకు ఉచితంగా పండ్లు, కూరగాయలు అలాగే నిత్యవసర సరుకులు అనేక మార్లు అందించడమే కాక ప్రజల ఆరోగ్య రీత్యా నెలకు రెండుసార్లు గ్రామంలో దోమల పొగ కొట్టించడం, గ్రామంలోని వివిధ వర్గాలకు తనదైన శైలిలో ఆటలపోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం, రహదారి గుండా వచ్చి పోయేవారికి చలివేంద్రం ఏర్పాటు, యువతీయువకుల ను ప్రోతహించుటకు గ్రామంలో వివిధ వినూత్న కార్యక్రమాలతో పాటు ఎన్నో సార్లు హెల్త్ క్యాంపు నిర్వహించి ఫ్రీగా మందులు పంపిణి చేశారన్నారు,.సర్పంచ్ గా తనకు వస్తున్న గౌరవ వేతనాన్ని కూడా గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా వివిధ పనులకు ఉపయోగించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మబ్బు మల్లేశం, ఏలే శ్రీనివాస్, తాటిపాముల రమేష్, రాజు, తిప్పారపు శ్రీను, చంద్రయ్య, నర్సయ్య, ప్రసాద్, శాద రాజు, మార్పు నరేందర్ రెడ్డి, మబ్బు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనీ మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడంజరిగింది.టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి మహేందర్ రెడ్డి ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ విడుదల చేశారు.వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని అన్నారు.పబ్లిక్ పరీక్షలపై విద్యార్థుల్లో ఉన్న భయం పోవడానికి ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని అన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూనే విద్యార్థులను చైతన్య పరిచేందుకుఅనేకకార్యక్రమాలు నిర్వహిస్తున్నమనిఅన్నారు.అదేవిధంగా త్వరలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్దులు బాగా చదివి ఉత్తీర్ణత సాధించి వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు దాసరి ప్రకాశ్, సాతీరి మనోజ్ మండ లనాయకులు మాదగొని లింగస్వామి నూనెరాము జోగు విక్రమ్ బోయనగేష్ లక్ష్మణ్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య అర్చకులకు కనీస వేతనం భద్రతను కల్పించాలి



**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**

తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ధూప దీప నైవేద్య అర్చకులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 6500 దేవాలయాలకు ఈ పథకంలో ఉన్న అర్చకులు గౌరవ వేతనం 10000 రూపాయలు 4000 ధూప దీప నైవేద్య ఖర్చులకు 6000 అర్చకుల ఇవ్వడం జరుగుతుంది ఇట్టి వేతనంతో అర్చకుల కుటుంబాలు జీవనం కొనసాగించడం కష్టంగా ఉన్నది కాబట్టి ఈ తరుణంలో డిడిఎన్ఎస్ అర్చకుల సామాన్య కోరికలు సాధించుకొనుటకురకై అర్చకులు అందరూ సమాఖ్య గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ కలిసి విజ్ఞాపన తెలియజేయాలని నిర్ణయించుచున్నాము చాలీచాలని వేతనాలతో కుటుంబం కొన కొనసాగించుకోలేకపోతున్నారు, కావున రాష్ట్రవ్యాప్తంగా ధూపదీప నైవేద్యం కింద అర్చకులు కు సరైన వేతనం అందించాలని మా యొక్క మనవి..

# పుస్తే మెట్టెల బహూకరణ



**ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:**

మండలంలోని కళ్ళెం గ్రామంలో తిప్పారపు పద్మ-పరశురాములు ల ప్రథమ పుత్రిక లావణ్య పెళ్లి సందర్భంగా ప్రభుత్వ అధ్యాపకులు, దళిత రత్న అవార్డు గ్రహీత మబ్బు పరశు రాం తన ఉదారత ను చాటి పుస్తే మెట్టెలు బహుకరణగా అందించారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఫౌండేషన్ యూత్ అధ్యక్షుడు మబ్బు రాజు,సలహాదారులు మబ్బు నాగేష్,మబ్బు కరుణాకర్,జీడికంటి పరశురాం మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మరణించిన మిత్రుని మరువని దోస్తులు

**వారి కూతురుపై 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్**

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేటలో ఎస్ఎస్సి మిలీనియం బ్యాచ్ సహాయనిధి తరపున గత కొంత కాలం క్రితం బ్యాచ్ మిత్రుడు బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాలగోని పరశురాములు మరణించగా వారి కుటుంబానికి అండగా నిలవాలని గతంలో స్నేహితులందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న శాశ్వత సహయనిధి నుండి పరశురాములు కూతురు పవిత్ర పేరు మీద 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

రాబోయే రోజుల్లో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారుఈ కార్యక్రమంలో సహాయనిది కమిటీ అధ్యక్షులు మదూరి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, కోశాధికారి బొమ్మన శ్రీనివాస్,బ్యాంకు వ్యవహారాల ఇంచార్జ్ వేముల గణేష్, ఉపాద్యక్షుడు కొత్త శ్రీనివాస్,కార్యదర్శులు కుడికాల సతీష్ ,బుర్ర శ్రీనివాస్, రావుల ఉపేందర్, బొమ్మేన ప్రసాద్ తదితర మిత్రులు పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయం చేయడం అదృష్టం



## -సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

## యాసంగి వరి నాట్లు వేసిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

**ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.**

ములుగు : దేశానికి అన్నం పెట్టే రైతన్న చేసే వ్యవసాయ పనులు చేయడం అదృష్టంగా భావించాలని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు,

ఆదివారం సెలవు రోజు కావటంతో ములుగు మండలం జంగాలపల్లి గ్రామ శివారులో ఉడత శ్రీదేవి - రమేష్ దంపతుల వరి పొలంలో తస్లీమా నాట్లు వేశారు,

మధ్యాహ్నం మహిళలతో కలిసి అన్నం తిన్నారు, రోజంతా పని చేసినందుకు గాను రూ. 300 తీసుకున్నారు,తదుపరి తస్లీమా మాట్లాడుతూ ఈ రోజుల్లో వ్యవసాయాన్ని చాలా మంది సంక్లిష్టమైన పనిగా భావిస్తున్నారని, కానీ వ్యవసాయం, రైతులు లేకపోతే మానవ మనుగడే కనుమ రుగవుతుందని అన్నారు,వ్యవసాయాన్ని భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని, సృష్టికి ఆహారం అందించే వ్యవసాయ రైతు కూలీగా పని చేయడం అదృష్టంగా భావించాలని తస్లీమా తెలిపారు,యువత సైతం అధునాతన పద్ధతిల్లో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలన్నారు, ప్రతి ఒక్కరూ అన్నదాతలకు చేదోడు వాదోడుగా ఉండాలని తస్లీమా తెలిపారు,తాను తీసుకున్న కూలీ డబ్బులకు మరికొంత కలిపి పేద మహిళ కూలీకి ఇచ్చిన తస్లీమా దాతృత్వం చాటుకున్నారు.

# థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలి

**ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల అకాడమీక్ ఉపాధ్యాయులను సిఆర్టీలుగా గుర్తించాలి**

**తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేత**

**జిల్లా అధ్యక్షులు వడ్డె బాల్ రాజు, కార్యదర్శి శ్రీకాంత్**



**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లాని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు బాల్ రాజు,కార్యదర్శి శ్రీకాంత్,ఆధ్వర్యంలో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి సిఆర్టిలుగా నియమించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లేన్ ఏరియాలో పని చేస్తున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గత 8 సంవత్సరాలనుండి పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్ ట్రక్టర్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించేల,వారికీ సిఆర్టితో కూడిన వేతనం అందిస్తూ, వారిని సిఆర్టిలుగా గుర్తించేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి తెలియ చేస్తానని అన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల పైల్ ను కమిషనరుకు ప్రపోజల్ చేపిస్తూ, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారులకు వివరిస్తానని అన్నారు.ముఖ్యంగా వేతనాల పెంపుదల విషయంలో మీకు తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్తానని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అకాడమీక్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించి వెంటనే జిఓ నంబర్ 1327 ను పరిశీలించి దర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేసి ఎలాంటి పీఫ్, ఇఎఫ్, జిఎస్టి కటింగ్ లేకుండా వేతనం అందించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పాఠశాల సతీష్ నాయక్, కృష్ణయ్య,జిల్లా సలహాదారులు కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల అకాడమీక్ ఉపాధ్యాయులు ఘంటసాల పెంటయ్య,పురుషోత్తం,నర్సిములు,పోషమ్మ ఉన్నారు.

## జాతర కు వచ్చే భక్తులు స్వీయ నియంత్రణ పాటించాలి

# పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ప్రజాగొంతుక న్యూస్/ములుగు/ ప్రతినిధి:కె అనిల్ కుమార్.

ఆదివారం మేడారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణం లో మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులు స్వీయ నియంత్రణ పాటించాలి అని భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ఆర్టీసీ 6వేల బస్ లను నడుపుతుంద ని మేడారం జాతరకు అందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని అన్నారు. అంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు పటిష్తున్నాం అని జాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని అన్నారు. అనంతరం మేడారం జాతర పూజారులకు ప్రత్యేక వస్త్రాలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్ , ప్రోటోకాల్ అధికారి రాజ్ కుమార్ , స్థానిక ఎమ్మార్వో రవీందర్ మేడారం జాతర పూజారులు పాల్గొన్నారు.

# దుద్దిల్ల.శ్రీధర్ బాబు చొరవతో నూతన సీ.సీ రోడ్ వర్క్ ప్రారంభం

అరెల్లి.దేవక్క-కొమురయ్య గౌడ్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల.తిరుపతి యాదవ్,

**ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :**

పెద్దపల్లి జిల్లా రత్నపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడు వార్డ్ కాకతీయ స్కూల్ బేగంపేట్ రోడ్ ఆవరణలో గౌరవ ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల.శ్రీధర్ బాబు చొరవతో సాంక్షన్ అయిన సి.సి. రోడ్ వర్క్ ఈరోజు పూజ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ అరెల్లి.దేవక్క-కొమురయ్య గౌడ్ ,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల.తిరుపతి యాదవ్,కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ.బాపన్న, రామగిరి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండారి.సదానందం, రత్నపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ.అంజన్న, తాజా మాజీ సర్పంచ్ దేవునూరి.రజిత-శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బొల్లపల్లి.స్వామి గౌడ్,ఎరుకల.బాబురావ్, మాజీ ఎంపీటీసీ వనం.రాంచందర్ రావు,తీగల.సమ్మయ్య,కొడారి.సదన్న,మట్ట.రాజ్ కుమార్,మొత్కూరి.అవినాష్ గౌడ్,గిరవేణ.రాములు యాదవ్,తాటి.గోపాల్,గుండ.రాజు,కురిమిళ్ళ.సుదాకర్,దార్నం.చంద్రమౌళి,బండారి.శివ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మేడారం సమ్మక్క సారక్క జాతర వెళ్లే భక్తులకు తగ్గ సౌకర్యాలు కల్పించాలి.

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

**ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :**

తెలంగాణ కుంభమేళా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం టీ.ఎస్.ఆర్.టీ.సి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను డిపో మేనేజర్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నూతన బస్సులకు రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా వారే బస్సులను నడిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు,పోలీస్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మేడారం సమ్మక్క సారక్క జాతర వెళ్లే భక్తులకు తగ్గ సౌకర్యాలు కల్పించాలి

## -రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

తెలంగాణ కుంభమేళా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం టీ.ఎస్.ఆర్.టీ.సి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను డిపో మేనేజర్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నూతన బస్సులకు



రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా వారే బస్సులను నడిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు,పోలీస్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో ద్వారా భక్తుల ఇంటి వద్దకే మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదం




ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

భక్తుల సౌకర్యార్థం మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదం తో పాటు పసుపు,కుంకుమ ను నేరుగా భక్తుల ఇంటికి తెచ్చి ఇచ్చే సౌకర్యాన్ని టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీస్ అందిస్తుందని మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పైన పేర్కొన్న స్కానర్ ద్వారా నేరుగా గాని, పేటియం ఆఫ్ లో ఈవెంట్స్ లో నేరుగా 1 ప్రసాదం కు 299/- చెల్లించి బుక్ చేసుకోవచ్చును.అలాగే కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ద్వారా గాని, బస్టాండ్ లోని కార్గో ఏజెంట్ ద్వారా గాని ప్రసాదం ను బుక్ చేసుకోవచ్చని,మరిన్ని వివరములకు కోరుట్ల డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్ 9154298572 ని సంప్రదించగలరనీ డిపో మేనేజర్ విజయ మాధురి తెలిపారు.

# అయోధ్యకు బయలుదేరిన కర సేవకుడు



బిజెపి జిల్లా నాయకులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో బిజెపి జిల్లా నాయకులు ఘనాపూర్ వెంకటయ్య గౌడ్ గతంలో కర సేవలో పాల్గొని భవ్య రామ మందిర నిర్మాణం పూర్తయిన తర్వాత రామయ్య దర్శనం కోసం అయోధ్యకు బయలుదేరినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అయోధ్య రామ మందిర్ నిర్మాణం కోసమే కర సేవల పాల్గొని జైలుకు వెళ్లడం జరిగింది. ఎన్నో ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు.ఆ శ్రీరాముడి జన్మస్థలంలో భవ్య రామ మందిరం బలరాముడి స్థాపన జరగడం మేము దర్శించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజారం రామచంద్రయ్య, చీపిరి రాములు, కొండ నర్సింలు,ఆంజనేయులు,పెద్ద సాయన్న,బీరయ్య,పిఎస్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్కూల్ టీచర్



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ హాలియా

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన బొడ్డు గీత హాలియాకి వచ్చిన సమయంలో రోడ్డుపైన తన డబ్బులు 33000/-రూ పడిపోగా అవి దొరికినస్కూల్ టీచర్ రేపాలఅశోక్ పోలీస్ స్టేషన్ కువచ్చి అప్ప చెప్పగా వాటిని తిరిగి బొడ్డు గీతకి ఇవ్వడం జరిగింది. దొరికికిన డబ్బులు తిరిగి అప్పచెపిన అశోక్ ను అభినందించిన హాలియా పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సతీష్ రెడ్డి

# చౌడారంలో ఎస్.ఎస్.సి 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని చౌడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక ప్రధానోపాధ్యాయులు జీ.రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.తమ 17 సంవత్సరాల తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్నీ ఘనంగా నిర్వహించారు.2006-2007 విద్యా సంవత్సరం నాటి విద్యార్థులు చాలా ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆనందంగా గడిపారు.మిత్రులందరు ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు.ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని మధుర జ్ఞాపకాలు తలుచుకుంటూ సంతోషంగా గడిపారు.వారు చదువుకునే రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు.అనంతరం చదువు చెప్పిన గురువులు యం.జనార్ధన్ రెడ్డి,డి.నరసింహారెడ్డి,టి.రామచంద్రం,బి.చొక్కయ్య,దూడల రమేష్,కన్న సోమయ్య,సంపత్ కుమార్,రాంరెడ్డి,ఆగయ్య,యేగిశ్వరిలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యాసారపు ప్రవీణ్,బాల్ నరసయ్య, ఎలబోయిన రాజు,ఎం.రాజు,సౌమ్య,భవాని,తిరుపతి మరియు పూర్వవిద్యార్థులు పాల్గోన్నారు.

## పుస్తే మెట్టెల బహూకరణ



ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:

మండలంలోని కళ్లెం గ్రామంలో తిప్పారపు పద్మ-పరశురాములు ల ప్రథమ పుత్రిక లావణ్య పెళ్లి సందర్భంగా ప్రభుత్వ అధ్యాపకులు, దళిత రత్న అవార్డు గ్రహీత మబ్బు

పరశురాం తన ఉదారత ను చాటి పుస్తే మెట్టెలు బహూకరణగా అందించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఫౌండేషన్ యూత్ అధ్యక్షుడు మబ్బు రాజు,సలహాదారులు మబ్బు నాగేష్,మబ్బు కరుణాకర్,జీడికంటి పరశురాం మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

రుద్రమదేవి షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నాల్గవ జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారు.పథకాలు గెలుపొందిన విద్యార్థులలో 37 మంది గోల్డ్ మెడల్స్ సాధించగా 6 రజత,3 కాంస్య పథకాలు సాధించారు.పథకాలు సాధించిన విద్యార్థులను ఆర్గనైజర్ రవి,లక్ష్మీ సామ్రాజ్యం,విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్,సీనియర్ కరాటే మాస్టర్స్ బాబురావు,శివకోటి,కరాటే కోచ్ ఓరుగంటి సంతోష్ కుమార్,యస్ఓ రాణి,పిఇటి మాదవి తదితరులు అభినందించారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన...



**- పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి**

**ప్రజా గొంతుక ఓదెల :**

సమ్మక్క సారలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, కమిటీ సభ్యులు సహకరించాలనిపోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డిఅన్నారు. ఆదివారం ఓదెల మండలంలోని జీలకుంట మడక. కొలనూరు గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం, పరిసరాలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు.సమ్మక్క సారలమ్మ జాతర కు భక్తులు హాజరై మొక్కులు సమర్పించుకుంటారనిజాతరకు వచ్చే భక్తులకుఎలాంటి సమస్యలు రాకుండాఅధిక రద్దీ ఉంటుంది కబట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, పోలీస్ బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటాయని సూచించారు ప్రశాంతంగా జాతర జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిధిని జంగయ్య పుత్రిక వివాహం బాటసింగారంలోని పద్మావతి గార్డెన్ పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపిపి తాడూరి వెంకట్ రెడ్డి చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి బోయదేవేందర్ చెంచల శ్రీనివాస్ పరిదంశేఖర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని ఏకశిలా పర్వతమైన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన మాదవి యాదగిరి వివాహ వేడుకలలో కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచభూతాల సాక్షిగా మూడు ముళ్ళు వేసి ఏడు అడుగులు నడిచిన భార్యను కంటికి రెప్పలా కాపాడుకోని జీవితంలో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు,వధూవరుల కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలి

**ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల అకాడమీక్ ఉపాధ్యాయులను సిఆర్టీలుగా గుర్తించాలి**

**తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేత**

**జిల్లా అధ్యక్షులు వడ్డె బాల్ రాజు, కార్యదర్శి శ్రీకాంత్**



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లాని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు బాల్ రాజు,కార్యదర్శి శ్రీకాంత్,ఆధ్వర్యంలో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి సిఆర్టిలుగా నియమించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్లేన్ ఏరియాలో పని చేస్తున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గత 8 సంవత్సరాలనుండి పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్ ట్రక్టర్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించేల,వారికీ సిఆర్టితో కూడిన వేతనం అందిస్తూ, వారిని సిఆర్టిలుగా గుర్తించేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి తెలియ చేస్తానని అన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాల అకాడమీ ఇన్స్ ట్రాక్టర్ ఉపాధ్యాయుల పైల్ ను కమిషనరుకు ప్రపోజల్ చేపిస్తూ, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారులకు వివరిస్తానని అన్నారు.ముఖ్యంగా వేతనాల పెంపుదల విషయంలో మీకు తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్తానని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అకాడమీక్ ఉపాధ్యాయులను సిఆర్టిలుగా గుర్తించి వెంటనే జిఓ నంబర్ 1327 ను పరిశీలించి దర్ద్ పార్టీ వ్యవస్థను రద్దు చేసి ఎలాంటి పీఫ్, ఇఎఫ్, జిఎస్టి కటింగ్ లేకుండా వేతనం అందించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పాఠశాల సతీష్ నాయక్, కృష్ణయ్య,జిల్లా సలహాదారులు కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల అకాడమీక్ ఉపాధ్యాయులు ఘంటసాల పెంటయ్య,పురుషోత్తం,నర్సిములు,పోషమ్మ ఉన్నారు.

### వృద్ధాశ్రమం నిర్వహణకై సహా భాగస్వామ్యం తో

# స్వచ్ఛంద సేవా సంస్థల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ : జనగామ జిల్లా పరిధిలో “వృద్ధుల వసతి గృహం” నిర్వహణ మరియు సేవలు అందించడానికిస్వచ్ఛంద సంస్థల సహ భాగస్వామ్యం కోసం ఆసక్తి గల,ఆర్థిక పరిపుష్టి కలిగి నిర్వహణలో 25 శాతం నిధులుభరించే శక్తి గల,నమోదిత స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా,శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారు ఒక ప్రకటన లో తెలిపారు.దరఖాస్తులను పూర్తివివరాలతో ఫిబ్రవరి 20 వ తేది వరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో



సమర్పించాలన్నారు.ఇతరవివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం,కలెక్టరేట్ జనగాం జిల్లా నందు సంప్రదించాలన్నారు.

## కళ్లెం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన వీడ్కోలు

ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం :

గ్రామ సర్పంచ్,గ్రామ పంచాయతీ పాలక వర్గం 5 సంవత్సరాల పదవీ కాలం పూర్తి అయిన సందర్బంగా ఆదివారం పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ ని,ఉప సర్పంచ్ శివరాత్రి మల్లేశంని, వార్డ్ మెంబెర్స్ ను మరియు కో ఆప్షన్ సభ్యులను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాటిపాముల లావణ్య రమేష్,మబ్బు సత్యనారాయణ, ఏలే శ్రీను మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు కలిసి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,గ్రామంలో ఎప్పటికి నుంచో ఉన్న మంచి నీటి సమస్యను అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో తీర్చడమే కాకుండా కరోనా సమయంలో సొంత ఖర్చులతో గ్రామ ప్రజలకు ఉచితంగా పండ్లు, కూరగాయలు మరియు నిత్యవస సరుకులు అనేక మార్లు అందించడమే కాక ప్రజల ఆరోగ్య రీత్యా నెలకు రెండుసార్లు గ్రామంలో దోమల మందు కొట్టించడం,గ్రామంలోని వివిధ వర్గాలకు తనదైన శైలిలో అటలపోటిలు,ముగ్గుల పోటీలు,వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం,రహదారి గుండా వచ్చి పోయేవారికి చలివేంద్రం ఏర్పాటుతో పాటు,యువతీయువకులను ప్రోతహించుటకు గ్రామంలో వివిధ వినూత్న కార్యక్రమాలతో పాటు ఎన్నో సార్లు హెల్త్ క్యాంపు నిర్వహించి ఫ్రీగా మందులు పంపిణి చేయడంతోపాటు,సర్పంచ్ గా తనకు వస్తున్న గౌరవ వేతనాన్ని కూడా గ్రామ ప్రజలకు ఉపయోగ పడే విధంగా వివిధ పనులకు ఉపయోగించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మబ్బు మల్లేశం,ఏలే శ్రీనివాస్,తాటిపాముల రమేష్,రాజు,తిప్పారపు శ్రీను,



చంద్రయ్య,నర్సయ్య, ప్రసాద్,శాద రాజు,మార్పు నరేందర్ రెడ్డి,మబ్బు వెంకటేష్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి: మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర (ప్రజా గొంతుక)వికె




క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఆల శశివర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం డిపిఎల్ 3 క్రికెటర్ ని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ టోర్నని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలు ఆడటం వల్ల స్నేహభావం పెరుగుతుందన్నారు. క్రీడలు ఆడటం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలను సమయస్ఫూర్తితో ఆడితే విజయం సాధించవచ్చు అన్నారు. క్రీడ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం వస్తుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకుని బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ యాదవ్ కరణం రాజు వెంకటేష్ మున్నూరు బాలరాజు కొండారెడ్డి నరేందర్ రెడ్డి యుగంధర్ రెడ్డి రెడ్డి చల్మారెడ్డి శ్రీకాంత్ జహంగీర్ చందు గౌడ్ పాల్గొన్నారు.

# జాతర కు వచ్చే భక్తులు స్వీయ నియంత్రణ పాటించాలి : పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ప్రజాగొంతుక న్యూస్/ములుగు/ ప్రతినిధి:కె అనిల్ కుమార్.

ఆదివారం మేడారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణం లో మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులు స్వీయ నియంత్రణ పాటించాలి అని భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ఆర్టీసీ 6వేల బస్ లను నడుపుతుంద ని మేడారం జాతరకు అందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని అన్నారు. అంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు పటిస్తున్నాం అని జాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని అన్నారు. అనంతరం మేడారం జాతర పూజారులకు ప్రత్యేక వస్త్రాలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్ , ప్రోటోకాల్ అధికారి



రాజ్ కుమార్ , స్థానిక ఎమ్మార్వో రవీందర్ మేడారం జాతర పూజారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా కనకం మొగ్లయ్య ఏకగ్రీవం





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యవర్గ సమక్షంలో నూతన చైర్మన్ గా తిరుమలాపురం గ్రామానికి చెందిన కనకం మొగులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో మొగులయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, రైతులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా నాయకులు ఘనపురం బచ్చిరెడ్డి, కుమ్మరి స్వామి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, సహకార సంఘం పాలకవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యకు బయలుదేరిన బిజెపి నాయకులు



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అయోధ్యకు బయలుదేరారు. భవ్య రామ మందిర నిర్మాణం పూర్తయిన తర్వాత రామయ్య దర్శనం కోసం అయోధ్యకు బయలుదేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ శ్రీరాముడి జన్మస్థలంలో భవ్య రామ మందిరం బలరాముడి స్థాపన జరగడం మేము దర్శించుకోవడం కోసం వెళ్లడం మా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మేడారం జాతర స్పెషల్ బస్సులను ప్రారంభించిన...







## - ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ గ్రౌండ్స్ లో మేడారం జాతరకు వెళ్ళే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టీసీ బస్సులకు ప్రత్యేక పూజలు చేసి ఆదివారం ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఈ సంవత్సరం మేడారం జాతరకు వెళ్ళే భక్తుల రవాణా అవసరాల కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ మన పెద్దపల్లి నుండి 200 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం మేడారం జాతరకు కూడా వర్తిస్తుందని అలాగే మా ఆడపడుచులందరూ ఉచితంగా మేడారం జాతరకు వెళ్లి ఆ సమ్మక్క సారలమ్మ దీవెనలను స్వీకరించాలని దీనికి అనుగుణంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటానికి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని విశాలవంతమైన పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్స్ లో అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యత వహించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం, సంబంధిత అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిదులు, మేడారం జాతర భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం 63వ వార్షికోత్సవాలు





కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం 63వ వార్షికోత్సవాలు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. నేడు 19-2-2024 సోమవారం రోజున స్వామి వారికి అర్చన. పూజ మరియు పల్లకి సేవ,దీపారాధన, అఖండ భజన కార్యక్రమం జరుగును. నిత్య పూజ సింధూర అలంకరణ పల్లకి సేవ తీర్థ ప్రసాదాల కార్యక్రమం ఉంటుంది కాబట్టి ఈ పూజ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, చుట్టు ప్రక్కల గల గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి విజయ కుమార్,దేశముఖ్ చంద్ర భూపాలరావు,పోమల అనంతయ్య,ఉప్పు అమర్,దోమ వెంకటయ్య, సంగన్న, షార్పొద్దీన్, వేముల రాములు,కరోబార్ యాద య్య తదితరులు ఉన్నారు.

# అపర మేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికఅపరమేధావిగా గుర్తింపు పొందిన గుగ్గిళ్ళ దివ్యమూర్తి అందరికీ తెలుసు గతంలో అతని పేరు మీద జాతీయ కమిటీ ఉంది ఆ కమిటీ మీద ఎన్నో చేయూత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఇప్పుడు నూతనంగా రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం నూతన కమిటీ ఆదివారం ఎన్నుకోవడం జరిగింది కమిటీ అధ్యక్షులుగా వేములవాడకు చెందినటువంటి ఎల్లా విజయనేత ఎన్నిక కావడం జరిగింది ఉపాధ్యక్షులుగా నేలకొండపల్లి మండలం అజయ్ తండకు చెందినటువంటి మాజీ సర్పంచ్ భర్త బానోత్ శంకర్ ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా నేలకొండపల్లి మండలం భైరవనపల్లి గ్రామానికి చెందిన ముప్పుడి రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది కోశాధికారిగా నేలకొండపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి చంద్రపాల్ ను, ప్రచార కార్యదర్శిగా బాణా పురానికి చెందిన సామల కిరణ్ ను సంయుక్త కార్యదర్శిగా నేలకొండపల్లి మండలం పైనంపల్లికి చెందిన పెదపాక జీవన్ బాబును, గౌరవ సలహాదారులుగా ఖమ్మం కు చెందిన ఎక్కిరాల రాజును, కోదాడకు చెందిన ఉప్పతల రాజును, నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి

గ్రామానికి చెందిన గరిడేపల్లి రామారావు ఎన్నుకోవడం జరిగింది ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు పంబ సూర్యనారాయణ జాతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి సురేపల్లి జ్ఞాన రత్నం, జాతీయ కోశాధికారి బొడ్డు బాబురావు, సలహాదారులు పసుమర్తి గురునాథం తదితరులు పాల్గొన్నారు

# మరణించిన మిత్రుని మరువని దోస్తులు



## వారి కూతురుపై 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేటలో ఎస్ఎస్సి మిలీనియం బ్యాచ్ సహాయనిధి తరపున గత కొంత కాలం క్రితం బ్యాచ్ మిత్రుడు బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాలగోని పరశురాములు మరణించగా వారి కుటుంబానికి అండగా నిలవాలని గతంలో స్నేహితులందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న శాశ్వత సహాయనిధి నుండి పరశురాములు కూతురు పవిత్ర పేరు మీద 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

రాబోయే రోజుల్లో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారుఈ కార్యక్రమంలో సహాయనిది కమిటీ అధ్యక్షులు మదూరి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, కోశాధికారి బొమ్మన శ్రీనివాస్,బ్యాంకు వ్యవహారాల ఇంచార్జ్ వేముల గణేష్, ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్,కార్యదర్శులు కుడికాల సతీష్ ,బుర్ర శ్రీనివాస్, రావుల ఉపేందర్, బొమ్మేన ప్రసాద్ తదితర మిత్రులు పాల్గొనడం జరిగింది.

# దుద్దిల్ల.శ్రీధర్ బాబు చొరవతో నూతన సీ.సీ రోడ్ వర్క్ ప్రారంభం



## అరెల్లి.దేవక్క-కొమురయ్య గౌడ్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల.తిరుపతి యాదవ్,

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా రత్నపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడు వార్డ్ కాకతీయ స్కూల్ బేగంపేట్ రోడ్ ఆవరణలో గౌరవ ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల.శ్రీధర్ బాబు చొరవతో సాంక్షన్ అయిన సి.సి. రోడ్ వర్క్ ఈరోజు పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ అరెల్లి.దేవక్క-కొమురయ్య గౌడ్ ,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల.తిరుపతి యాదవ్,కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ.బాపన్న, రామగిరి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండారి.సదానందం, రత్నపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ.అంజన్న, తాజా మాజీ సర్పంచ్ దేవునూరి.రజిత-శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బొల్లపల్లి.స్వామి గౌడ్,ఎరుకల.బాబురావ్, మాజీ ఎంపీటీసీ వనం.రాంచందర్ రావు,తీగల.సమ్మయ్య,కొడారి.సదన్న,మట్ట.రాజ్ కుమార్,మొత్కూరి.అవినాష్ గౌడ్,గిరవేణ.రాములు యాదవ్,తాటి.గోపాల్,గుండ.రాజు,కురిమిళ్ళ.సుదాకర్,దార్నం.చంద్రమౌళి,బండారి.శివ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారక్క జాతర వెళ్లే భక్తులకు తగ్గ సౌకర్యాలు కల్పించాలి.



## రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

తెలంగాణ కుంభమేళా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం టీ.ఎస్.ఆర్.టీ.సి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను డిపో మేనేజర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేస్తూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నూతన బస్సులకు రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా వారే బస్సులను నడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు,పోలీస్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన గుండెటి ఐలయ్య

ప్రజా గొంతుక పెద్దపల్లి :



పెద్దపెల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణ్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వారితో కొమరయ్య యాదవ్ , శ్రీనివాస్ యాదవ్ , జంగం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉష దయాకర్ రావు జన్మదిన వేడుకలు



**-ఎద ప్రజలను ఆదుకున్న మాతృ మూర్తి ఉషమ్మ**

పెద్దవంగర ఫిబ్రవరి 18(ప్రజా గొంతుక )ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాలకుర్తి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేసి పేద ప్రజలను ఆదుకున్న మాతృమూర్తి అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు.మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సభరాలు చేయడం జరిగింది.తర్వాత మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మండలంలో కరోనా సమయంలో ఆనందయ్య మందు మరియు నిత్యవసర వస్తువులు మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు మహిళలకు పంపిణీ చేశారు.నిరుద్యోగులకు ట్రస్ట్ ద్వారా కానిస్టేబుల్ పంచాయతీ కార్యదర్శి,ఎస్ఐ,టెట్టు విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చి బుక్స్ పంపిణీ చేసిన ఘనత వీరికే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్,మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి ముజీబుద్దీన్,మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీశ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి,రెడ్డబోయిన గంగాధర్,ఆరుట్ల వెంకట్ రెడ్డి, పులిగుల్ల కుమారస్వామి, మండల పార్టీ ప్రచార కార్యదర్శి పులిగుల్ల పూర్ణచందర్,మాజీ సర్పంచ్ చింతల భాస్కర్ మాజీ ఉపసర్పంచ్,శ్రీరాం రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక బిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరుట్ల వెంకటరెడ్డి,మండల సీనియర్ నాయకులు విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి,వడ్డెకొత్తపల్లి గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు బొల్లు సతీష్,వడ్డె కొత్తపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు బొల్లు కుమార్,యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న ఎస్ఎంరెడ్డి ఫంక్షన్ హాల్ లొ మునుగోడు మండలం కిస్టాపురం గ్రామానికి చెందిన బీమనపల్లి శంకరయ్య మాజీ సర్పంచ్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన యువకులకు సన్మానం



ప్రజాగొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కట్కూరు గ్రామానికి చెందిన గుడిసెల రవి, బండ బాలరాజు, మరి కింది రమేష్ ను ముగ్గురు ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగ సాధించారు. వారి ముగ్గురిని కట్కూర్ మాజీ సర్పంచ్ సునీత రాజు, సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ యువత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తారు. కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని యువకులు నిరూపించారని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఈ విధంగా చదివి కష్టపడి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కేంగర్ల రవి ,మునిని భాను ,పబ్బాల రాజు ,ఏనుగుల ప్రశాంత్, తమ్ముడి రజనీకాంత్, జిట్ట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతకి బహుమతులు పంపిణి



దుద్దిల శ్రీనుబాబుప్రజా గొంతుక/కాటారం

కాటారం మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీపాద స్మారక %ఽూ% -1 క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన జట్లకి దుద్దిళ్ల శ్రీను బాబు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీను బాబు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది కావున అందరూ సాధ్యమైనంత వరకు ఎ క్రీడలోనైన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్య వంతంగా జీవించ వచ్చి అని తెలిపారు,యువకులు కేవలం చదువుతూనే కాకుండా క్రీడా రంగం లో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందని అలాగే యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగం లో ముందుకు వెళ్ళాలని కోరారు.

## పలు కుటుంబాలకు 50 కేజీల బియ్యం వితరణ చేసిన డీసిసి కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/నర్మెట్ట:



మండలంలోని నర్మెట్ట టౌన్ లో గత వారంలో అనారోగ్యంతో మరణించిన గడ్డం లచ్చమ్మ,ఇరుగు నర్సవ్వ,పులిఎంకమ్మ లు మరణించిన విషయం తెలుసుకున్న జనహృదయ నేత బడుగు బలహీనవర్గాల నేత,జనగామ జిల్లా డీసిసి కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి ఆదివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజిల బియ్యం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బండిఅశోక్,మండల మహిళా అధ్యక్షురాలు దేవుల పల్లి భాగ్యమ్మ,నర్మెట్ట టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీదర్,ఉపాధ్యక్షుడు మడిపెద్ది స్వామి,గొపగాని నరేష్,యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు పల్లె ప్రభుదాస్,గడ్డం మహేష్, భాస్కర్,పులిరేణుక,సీనియర్ నాయకులు కొన్నేఅంజనేయులు,దన్నరపు వీరారెడ్డి,వలబోజు శ్రీనివాస్,పులి కనకయ్య,చెవుల రాజు,తిగుల్ల భూపతి,శివరాత్రి మహేష్,చందర్,కొన్నేతిరుపతి, గోల్కొండ రవి,అనంద్ దాస్, నాగరాజు,సంగి,మల్లేష్,మడిపెద్ది శ్రీనివాస్,గాలి రామక్రిష్ణ,ఎర్రబోయిన మహేందర్,బందారం కుమార్,హైమద్,కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపిన...



**- మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి**

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

అఖిల భారత యాదవ మహాసభ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు , ప్రముఖ సీనియర్ న్యాయవాది , ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ తల్లి ఇటీవల మరణించగా దినకర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపిన మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

వారితో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘము మాజీ డైరెక్టర్ జంగం కొమురయ్య యాదవ్ , కొండ రవి , అడ్వకెట్ శివకృష్ణ యాదవ్ , అవుల లక్ష్మీ రాజం యాదవ్ , బోయినీ భూమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ నాయకుని ఆధ్వర్యంలో అయోధ్యకు తరలిన కార్యకర్తలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర గద్వాల సంచాలకులు, విశ్వహిందూ పరిషత్తు నాయకుడు ఫణి మోహనరావు తనతోపాటు మరో 13 మంది మొత్తం 14 మంది తో అయోధ్యకు బాల రాముని దర్శనం కోసం బయలుదేరారు. ఆదివారం నాడు గద్వాల నుంచి 14 మంది సికింద్రాబాద్ స్టేషన్ కి వెళ్లి అక్కడినుండి అయోధ్యకు ట్రైన్ లో బయలుదేరుతున్నట్లు ఫణి మోహన్ రావు తెలిపారు. అయోధ్య బాల రాముని దర్శనం అనంతరం తిరిగి శుక్రవారం నాడు గద్వాలకు చేరుకుంటామని ఆయన తెలియజేశారు.

## ముల్కనూర్ అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక



ప్రజాగొంతుక న్యూస్ // భీమదేవరపల్లి

అధ్యక్షులు మాడుగుల భరత్ కుమార్, ఉపాధ్యక్షులు మాడుగుల అజిత్ కుమార్, మాడుగుల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాడుగుల నరేందర్,కోశాధికారి మాడుగుల వేణు, కార్యవర్గ సభ్యులు మాడుగుల రమేష్, మాడుగుల దిలీప్ మాడుగుల బాబు తదితరులను ఎన్నుకున్నారు. పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ కొమరయ్య, సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు మాడుగుల అశోక్, మాడుగుల ఈశ్వరయ్య, స్వామి, నవీన్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి!!**



**కల్వకుర్తి మాడ్గుల ఫిబ్రవరి 18 ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు**

మాడ్గుల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు సర్కిల్ ఇన్ స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపాడు.వారు తెలిపిన వివరాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగార్జునసాగర్ హైవే రోడ్డు పై కోల్కులపల్లి గేటు సమీపంలోని చాకలి శేరిపల్లి గేటు వద్ద ఈ నెల16 రాత్రి 10 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలు కాగా స్థానికులు గమనించి 108 అంబులెన్స్ లో చికిత్స కొరకు హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందగా మృత దేహాన్ని ఉస్మానియా ఆసుపత్రిలో మర్చురి గదిలో భద్రపరచినట్టు ఇన్ స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.మృతుని బంధువులు ఎవరైనా ఉంటే మాడ్గుల పోలీస్ స్టేషన్ లో సంప్రదించ గలరు అని ఆయన తెలిపారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల ఇందిర సత్తిరెడ్డి కుమారుని వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన తెలంగాణ ఉద్యమ నాయకులు బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం 63వ వార్షికోత్సవాలు



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరికి నియోజకవర్గ కుల్కచర్ల మండల పరిధిలోని, ముజాహిద్ పూర్ గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం 63వ వార్షికోత్సవాలు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.నేడు 19-2-2024 సోమవారం రోజున స్వామి వారికి అర్చన. పూజ మరియు పల్లకి సేవ,దీపారాధన, అఖండ భజన కార్యక్రమం జరుగును. నిత్య పూజ సింధూర అలంకరణ పల్లకి సేవ తీర్థ ప్రసాదాల కార్యక్రమం ఉంటుంది కాబట్టి ఈ పూజ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, చుట్టు ప్రక్కల గల గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి విజయ కుమార్, స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించిన హై స్కూల్ కనగర్తి విద్యార్థులు...



ప్రజా గుంతక ఓదెల :

ఆదివారం అంబేద్కర్ స్టేడియం వేదికగా జరిగిన బాక్సింగ్ అసోసియేషన్ పోటీల్లో కనగర్తి కి చెందిన విధ్యార్థులు ఏకంగా ఎనిమిది మంది బంగారు పథకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎన్నిక నిగయ్యారు ఈ నేపథ్యంలో ఈనెల21 బుధవారం హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఈ ఎనిమిది మంది విద్యార్థులు పల్గొనబోతున్నారు.

పతకాలు సాధించిన విధ్యార్థుల రాయిళ్ళ కల్యాణీ.పెండెం కావ్య శ్రీ.దామ రిషి చరని.వేల్పుల.అక్షిత.కొలిపాక అక్షర.రాయిల్లా బాలరాజు.ఒల్లే అక్షయ్ కార్తీ.పెండెం పవన్లు రాష్ట్ర స్థాయిలో పాల్గోనబోతున్నారుఆటల్లో పిల్లల ప్రతిభ పట్ల ఎంఈఓ రాజయ్య .పాఠశాల హెచ్ఎం వై.రమేష్ మరియు పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు ఆనంద%శీ% వ్యక్తం చేశారు..

# గిరిజనంలో వెలుగులు నింపుతాం




విద్యా, వైద్యం, ఉపాధికి ప్రణాళికలు
భద్రాద్రి ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
కరకట్ట మరమ్మతులకు ప్రణాళికలు : తుమ్మల
- గిరిజన గ్రామాల్లో రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
-బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లంకి దక్కని ప్రోటోకాల్

భద్రాచలం రూరల్:
గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా విద్యా, వైద్యం, ఉపాధి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టితోపాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఉన్నత చదువులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. గిరిజన గ్రామాల్లో వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు 100 పడకల ఆస్పత్రి నుంచి పీహెచ్‌సీ వరకు అంబులెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. పీహెచ్‌సీల్లో సరిపడా సిబ్బంది లేకపోతే స్థానిక యువతను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవాలని సూచించారు. పాలకమండలిలో చేసిన ప్రతి నిర్ణయాన్ని తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు.
మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. భద్రాచలం ఏజెన్సీని గోదారి వరదల నుంచి కాపాడేలా కరకట్ట మరమ్మతులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. భద్రాచలం రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఐటీడీఏ నుంచి వచ్చే ప్రతి రూపాయి గిరిజన అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆయన కోరారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన గిరిజన యువతకి ఉపాధి అవకాశాలు చూపించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన ఐటీడీఏ పాలకమండలి సమావేశాలు ఏండ్ల తరబడి జరగటం లేదని, కొత్త ప్రభుత్వంలోనైనా కచ్చితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన గ్రామాల్లో అనేక సమస్యలు తిష్ట వేశాయని, వాటి పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.
భద్రాచలం ఎమ్మెల్యేకు దక్కని ప్రోటోకాల్
ఆదివారం భద్రాచలంలో జరిగిన ఐటీడీఏ పాలకమండలి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి ప్రోటోకాల్ దక్కలేదు. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యుడే అధ్యక్షత వహించాల్సి ఉండగా అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. కనీసం వేదిక మీదకే ఆహ్వానించకపోవడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీ అనే కారణంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు అధ్యక్షత వహించే అవకాశాన్ని ప్రభుత్వ పెద్దలు కల్పించలేదని ఆరోపించారు. సమావేశంలో ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక అలా, ఓఎస్‌డీ కృష్ణ భాస్కర్, భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ తదితరులు పాల్గొన్నారు.